తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక


# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

మంగళవారం అక్టోబరు 28 2025 | సంపుటి :03 | సంచిక :116 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,








# తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ పేరు..

## ప్రతిపాదించిన జస్టిస్ గవాయ్



2లో

# డిజిటల్ అరెస్ట్..

## అత్యంత భయంకరమైన ముప్పు: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము





దిల్లీ: డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు. పేజి 2లో

## మనీవ్యూ'కు టోపీ..

# 3 గంటల్లో రూ.49 కోట్లు దోచేశారు..

రుణాలిచ్చే యాప్‌నకే సైబర్ నేరగాళ్లు కుచ్చుటోపీ పెట్టారు. యాప్ ఏపీఐ సిస్టమ్‌లోకి చొరబడిన హ్యాకర్లు.. మూడు గంటల వ్యవధిలోనే రూ.49 కోట్లు కొట్టేశారు . జాతీయ మీడియా కథనాల ప్రకారం..

విజ్డమ్ ఫైనాన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నడుస్తోన్న మనీవ్యూ యాప్ ను హ్యాకర్లు టార్గెట్ చేశారు. దుబాయ్, చైనా, హాంకాంగ్, ఫిలిప్పైన్స్ నుంచి అంతర్జాతీయ ముఠా సైబర్ దాడికి పాల్పడింది. యాప్‌నకు చెందిన ఏపీఐ కీని ఉపయోగించి మూడు గంటల వ్యవధిలో రూ.49 కోట్లను 653 నకిలీ ఖాతాల్లోకి బదిలీచేశారని బెంగళూరులోని సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ వెల్లడించింది. దుబాయ్‌లోని భారత సంతతికి చెందిన వ్యక్తి ఈ దాడికి సూత్రధారని వెల్లడించింది.

పేజి 2లో



# మొంథా తుపాను..

## ఒక్కో కుటుంబానికి రూ.3 వేల సాయం: చంద్రబాబు



- పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలి.
- పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలి.
- కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేయాలి.
- పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి.
- జిల్లాల్లో అత్యవసర వైద్య సేవలు అందించే సిబ్బంది అందుబాటులో ఉండాలి.
- భవిష్యత్‌లో వచ్చే తుపాన్లను ఎదుర్కొనే విధంగా ఈ కార్యాచరణ ఒక రోల్‌మోడల్‌గా ఉండాలి.

## పత్తిలో తేమ 12 శాతం మించకుండా చూసుకోవాలి: మంత్రి తుమ్మల

పేజి 2లో





# మొంథా తుపాను..

## సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు కు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో పలు అంశాలపై సీఎంతో ప్రధాని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలను మోదీకి చంద్రబాబు వివరించారు. అనంతరం ఆర్టీజీఎస్‌లో మంత్రులు లోకేశ్, అనిత, సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేశ్‌కు సీఎం సూచించారు. పేజి 2లో



## రైతులకు నష్టం జరగకుండా పంటలు కొనుగోలు చేయాలి: సీఎం రేవంత్

2లో

- పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత మరియు తేమ శాతాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.
- పత్తిలో తేమ 12 శాతానికి మించకుండా చూసుకోవాలని సూచించారు.
- తేమ శాతం 12% మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదని స్పష్టం చేశారు.
- పత్తి రైతులకు గరిష్ఠ మద్దతు ధర అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, ఈ విషయంలో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ కూడా రాశామని తెలిపారు.

## తుపానుపై సామాజిక మాధ్యమాల్లో సంయమనం పాటించాలి: హోంమంత్రి అనిత



అమరావతి: 'మొంథా' తుపాను నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు సమాచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ హోంమంత్రి అనిత సూచించారు. తుపానుపై సామాజిక మాధ్యమాల్లో సంయమనం పాటించాలని.. థంబ్‌నెయిల్స్‌తో ప్రజలను తప్పుదారి పట్టించవద్దని పేర్కొన్నారు. సంచలన హెడ్డింగ్‌లతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు. తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని.. తప్పుడు ప్రచారాలకు, గందరగోళానికి ఆస్కారం ఇవ్వొద్దని పేర్కొన్నారు.

## గేట్లు, స్యూయిజ్‌లు, సక్రమంగా పనిచేసేలా చూడండి



2లో

- ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- సచివాలయం నుంచి సమీక్షించిన మంత్రి నిమ్మల



# కాకినాడ వద్ద తీరం దాటనున్న మొంథా తుఫాన్

## అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలి

## జిల్లా అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష

మొంథా తుపాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు.మొంథా తుపాను కాకినాడ ప్రాంతంలో తీరం దాటనుందని తెలిపారు. ఈ క్రమంలో కాకినాడ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పి. నారాయణ, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో అధికారులకి పలు కీలక సూచనలు చేశారు డిప్యూటీ సీఎం. కాకినాడ జిల్లాలో 12 మండలాలపై మొంథా తుపాను ప్రభావం ఉంటుందని తెలిసిన క్రమంలో ముందస్తు చర్యలు పకడ్బందీగా ఉండాలని సూచించారు పవన్ కల్యాణ్. పేజి 2లో



2లో

## ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

- బాకీపడ్డ 24 వేలు ఒక్కొక్కరి ఖాతాలో వేయాలి
- ఆటోడ్రైవర్లకు మద్దతుగా హరీష్ రావు డిమాండ్

# సంపాదకీయం

## నటులు కులదైవాలా

ఇద్దరు సినిమా వాళ్ల మధ్య ఎప్పటి నుంచో ఉన్న వైషమ్యాల నేపథ్యంలో శాసనసభలో చోటుచేసుకున్న ఒక సంఘటన... ఆంధ్రప్రదేశ్‌లో మరో సమస్యే లేనట్టుగా అదే ప్రధాన సమస్యగా మారడమేమిటి? శాసనసభలో చోటుచేసుకున్న సంభాషణలను రికార్డుల నుంచి తొలగించినా అదే అంశాన్ని పట్టుకొని వేలాడటమేమిటి? హవ్వ... నవ్విపోదురుగాక! ఈ ఎపిసోడ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పరిస్థితి చూస్తే జాలేస్తుంది. కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్నట్టుగా ఆయన నలిగిపోతున్నారు. ఈ మొత్తం వ్యవహారాన్ని విడిగా చూడలేం. ఆంధ్రప్రదేశ్‌ను పట్టి పీడిస్తున్న కుల జాఢ్యం వల్ల సమస్య కానిది కూడా సమస్యగా మారుతోంది. నిజానికి శాసనసభలో ఆ రోజు తెలుగుదేశం సభ్యుడు నందమూరి బాలకృష్ణ అన్న మాటలను కాదు %–% నిండు సభలో ఆయన ప్రవర్తించిన తీరును తప్పు పట్టాలి. బాలకృష్ణ శాసనసభకు ఎన్నికవడం ఇది మొదటిసారి కాదు. మూడో పర్యాయం. సభ మర్యాదల గురించి ఆయనకు తెలియదని అనుకోగలమా? చలువ కళ్లద్దాలను తలపైకి నెట్టి, రెండు జేబులలో చేతులు పెట్టుకొని ఆయన మాట్లాడటం సభా మర్యాదలను ఉల్లంఘించడమే! ఒకప్పుడు సభ్యుడు ఎవరైనా ఇలా ప్రవర్తించి ఉంటే సభాపతి తీవ్రంగా మందలించి ఉండేవారు. గతంలో సభ్యులు సభలో వార్తా పత్రికలు చదవడాన్ని కూడా సభాపతులు అనుమతించేవారు కాదు. ఇప్పుడా మర్యాదలు, సంప్రదాయాలు గాలికి పోయాయి. ఎన్టీఆర్ అంతటి వారు కూడా తను వాడిన మాటలకు సభలో ఇబ్బంది పడాల్సి వచ్చింది. చివరకు శాసనసభను బహిష్కరించాల్సిన తీవ్ర నిర్ణయాన్ని అప్పుడు ఆయన తీసుకున్నారు. ఆ రోజు కాంగ్రెస్ సభ్యురాలు నన్నపనేని రాజకుమారి ఎన్టీఆర్‌ను విమర్శిస్తూ ఒక కాగితం చూపించారు. 1983లో తన పార్టీ తరఫున తొలిసారి నెగ్గి ఎమ్మెల్యే అయిన రాజకుమారి సభలో తనను విమర్శించడాన్ని జీర్ణించుకోలేని ఎన్టీఆర్ 'ఆ కాగితాన్ని మడిచి...' అని ఇంకేదో అన్నారు. అంతే, అధికార కాంగ్రెస్ సభ్యులు ఆయనపై విరుచుకుపడ్డారు. క్షమాపణలు చెప్పాలని కోరారు. దీంతో అహం దెబ్బతిన్న ఎన్టీఆర్ విసవిసా నడుచుకుంటూ సభాపతి స్థానం వద్దకు వెళ్లి తన భుజంపై ఉన్న కండువాను పోడియంపై పెట్టి తన స్థానం వద్దకు వెళ్లి, తనకు జరిగిన అవమానానికి నిరసనగా శాసనసభను బహిష్కరిస్తున్నానని ప్రకటించి సభ నుంచి వెళ్లిపోయారు. నిజానికి ఎన్టీఆర్ అంత తీవ్ర నిర్ణయం తీసుకుంటారని తెలుగుదేశం పార్టీ వారెవరికీ తెలియదు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ఎన్టీఆర్ సభకు హాజరు కాకూడదని నిర్ణయించుకోవడంతో చంద్రబాబు నాయుడే ప్రతిపక్ష నాయకుడి పాత్ర పోషించారు. ఇది గతం! సభలో పాటించవలసిన నియమాలు, సంప్రదాయాలకు అప్పట్లో అంత విలువ ఉండేది. కాలక్రమంలో సభాపతులు తమ పట్టు కోల్పోతూ వచ్చారు. ముఖ్యమంత్రుల కనుసన్నల్లో పనిచేయడానికి అలవాటుపడ్డారు. ఇప్పుడు అసలు విషయానికి వద్దాం!

నందమూరి బాలకృష్ణ ఆ రోజు చిరంజీవిని ఏమన్నారో స్పష్టత లేదు. కానీ... మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత సభలో సభ్యుడైన జగన్మోహన్‌రెడ్డిని మాత్రం పరోక్షంగా సైకోగాడు అని బాలకృష్ణ వ్యాఖ్యానించారు. నిండు సభలో సహచర సభ్యుడిని సైకోగాడు అనడం, కళ్లజోడును తలపైకి నెట్టుకొని, జేబుల్లో చేతులు పెట్టుకొని మాట్లాడటం కచ్చితంగా అభ్యంతరకరమే. సభాపతి స్థానంలో ఉండిన ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు కూడా దీనిపై అభ్యంతరం చెప్పకుండా మౌనంగా ఉండిపోయారు. సభా నాయకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు అయినా చొరవ తీసుకొని బాలకృష్ణను సరిదిద్ది ఉండవలసింది. ఇవేమీ జరగకపోగా చిరంజీవిని ఉద్దేశించి బాలకృష్ణ అవమానకరంగా మాట్లాడినట్టుగా ప్రచారం జరిగింది. ఇంకేముందీ, కులాల కుంపట్లు రాజుకున్నాయి. మెగాస్టార్ చిరంజీవికి మద్దతుగా ఆయన అభిమానులు, బాలకృష్ణకు మద్దతుగా ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోయారు. చిరంజీవి తరఫున మాట్లాడిన కొందరైతే ఆయనను ఏమైనా అంటే చంపేస్తామని హెచ్చరించేదాకా ఆవేశపడిపోయారు. కమ్మ%–%కాపు కులాల మధ్య కుంపట్లు రాజుకోవడంతో ఆ మంటల్లో చలి కాచుకొనే ప్రయత్నాన్ని వైసీపీ వాళ్లు చేశారు. రాష్ట్రంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉంది. కూటమి ప్రభుత్వంలోనూ, కూటమిలోనూ తాము ఆరాధించే పవన్ కల్యాణ్‌ది ప్రధాన పాత్ర అయినందున కాపులు ఆక్రోశపడ్డారు. ప్రతిగా కమ్మవాళ్లు కూడా స్పందించారు. ఈ రెండు కులాలనూ విడదీస్తే రాజకీయంగా లాభిస్తుందని భావించిన వైసీపీ నాయకులు తెర వెనుక నుంచి కాపులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. సినిమా వేరు%–% రాజకీయం వేరు అన్నది మరుగున పడింది. ఆంధ్రప్రదేశ్‌లో చాలా కాలం నుంచి రాజకీయాలు, సినిమా కలగాపులగం అయ్యాయి. అదే సమయంలో అధికారం కోసం, ఆధిపత్యం కోసం మూడు కులాల మధ్య పోరాటం మొదలైంది. రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీపై రెడ్ల పార్టీగా ముద్రపడలేదు. కాకపోతే అధిక శాతం రెడ్లు ఆ పార్టీకి మద్దతు పలికేవారు. జగన్‌రెడ్డి సొంత పార్టీ పెట్టుకున్న తర్వాత రెడ్లు ఆయనను సొంతం చేసుకున్నారు. అదే సమయంలో మెజారిటీ క్రైస్తవులు కూడా జగన్‌ను తమ సొంతం అనుకున్నారు. తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపించిన నాటి నుంచి కమ్మ వాళ్లు ఆ పార్టీని తమ సొంత పార్టీగా భావించడం మొదలుపెట్టారు. పార్టీ నాయకత్వం చంద్రబాబు నాయుడి చేతుల్లోకి వచ్చిన తర్వాత ఆయన తనపై కుల ముద్ర పడకుండా జాగ్రత్త పడ్డారు. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని ప్రారంభించారు. అనుభవరాహిత్యంతోపాటు ఇతరత్రా కారణాల వల్ల రాజకీయంగా ఆయన విఫలమయ్యారు. తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి క్రమంగా రాజకీయాలకు దూరం జరిగారు.

కమ్మ, రెడ్లతో పోల్చితే సంఖ్యా బలం అధికంగా ఉన్న కాపులను ఈ పరిణామం నిరాశపరిచింది. తమ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి పదవి దక్కకపోవడమేమిటి? అని మదనపడుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ జనసేన పార్టీని ప్రారంభించారు. దీంతో కాపులలో మళ్లీ ఆశలు చిగురించాయి. పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడాలన్న కాంక్ష వారిలో మళ్లీ చిగురించింది. అయితే 2019 ఎన్నికల్లో సొంతంగా పోటీకి దిగిన జనసేన పార్టీకి కేవలం ఒక్క సీటే లభించింది. రెండు స్థానాల్లో పోటీ చేసిన పవన్ కల్యాణ్ సైతం రెండు చోట్లా ఓడిపోయారు. అయినా ఆయన నిరాశ చెందకుండా పార్టీని కొనసాగించారు. దురదృష్టవశాత్తు ఆయన అభిమానుల వ్యాఖ్యలు, పవర్తన కారణంగా జనసేన అంటే కాపుల పార్టీగా ముద్రపడింది. అదే సమయంలో ముఖ్యమంత్రిగా ఉండిన జగన్మోహన్‌రెడ్డి కమ్మ కులస్తులను ద్వేషించడంతోపాటు ఆ కులానికి చెందిన ప్రముఖులను వేధించడంతో ఆ సామాజిక వర్గం వారంతా గంపగుత్తగా తెలుగుదేశం పార్టీకి జైకొట్టారు. తన బలం%–%బలహీనత గుర్తించిన పవన్ కల్యాణ్ తెలుగుదేశం పార్టీతో జతకట్టారు. చంద్రబాబుకు కూడా ఈ పొత్తు అనివార్యం అయింది. భారతీయ జనతా పార్టీ కూడా చేతులు కలపడంతో మూడు పార్టీలూ ఎన్డీయే కూటమిగా ఎన్నికలకు వెళ్లాయి. ఆ తర్వాత ఏం జరిగిందో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరస్పరం గౌరవించుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఒకరకంగా వారిరువురికీ ఇది ఒక రాజకీయ అనివార్యత. ఈ తరుణంలో బాలకృష్ణ వ్యాఖ్యలు సరికొత్త వివాదాన్ని తెరమీదకు తెచ్చాయి. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి సినిమా పరిశ్రమలో కష్టపడి పైకి వచ్చిన చిరంజీవిని అవమానించారని పవన్ కల్యాణ్ సైతం ఎన్నో సందర్భాలలో అన్నారు. ఇప్పుడు ఏర్పడిన తాజా వివాదంతో.. 'ఆ రోజు ఏమీ జరగలేదు. జగన్‌రెడ్డి మమ్మల్ని బాగా చూసుకున్నారు' అని కొంత మంది జగన్ తరఫున వకల్తా పుచ్చుకొని మాట్లాడారు. అప్పట్లో జగన్‌రెడ్డి తన పట్ల అమర్యాదగా ప్రవర్తించి ఉండకపోతే కనీసం చిరంజీవి అయినా అప్పుడే స్పష్టం చేసి ఉండాల్సింది. అదేమీ జరగకపోవడంతో చిరంజీవికి అవమానం జరిగిందనే అందరూ భావించారు.

**కుటుంబాలు... కులాల కుంపట్లు...**

ఈ విషయం అలా ఉంచితే, ముఖ్యమంత్రి కుర్చీకోసం మూడు కులాల మధ్య మొదలైన ఆధిపత్య పోరు ఇప్పుడు మూడు కుటుంబాల మధ్య కేంద్రీకృతం అయింది. మెజారిటీ రెడ్లు, క్రైస్తవులు, ఎక్కువ మంది ముస్లింలు వైఎస్ రాజశేఖరరెడ్డి వారసుడిగా జగన్మోహన్‌రెడ్డిని మాత్రమే గుర్తించారు. రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిలను కూడా వారు ఆయన రాజకీయ వారసురాలిగా గుర్తించడం లేదు. ప్రతిగా కమ్మవారు నారా చంద్రబాబు కుటుంబానికి సంఘీభావం ప్రకటించారు. కాపులు తమ సామాజిక వర్గానికి ఏకైక ప్రతినిధిగా కొణిదల కుటుంబాన్ని తలకెత్తుకున్నారు. నిజానికి ఈ మూడు సామాజిక వర్గాలలో రాజకీయంగా ఎందరో ఉద్దండులు ఉండేవారు. ఉన్నారు కూడా! రెడ్లలో నాయకులకు కొదవ లేదు. అయినా జగన్‌రెడ్డి రంగప్రవేశంతో వారంతా ద్వితీయ శ్రేణి నాయకులుగానే ఉండిపోవాల్సిన పరిస్థితి. కాపుల విషయంలో కూడా ఇదే జరిగింది. నిజానికి కొణిదల కుటుంబంలో ఎవరికీ రాజకీయ అనుభవం లేదు. రాజకీయంగా మూడు నాలుగు దశాబ్దాల అనుభవం కలిగిన నాయకులు ఎందరో కాపుల్లో ఉన్నారు. అయితే చిరంజీవి కుటుంబ రంగప్రవేశంతో వారంతా వెనుకబడిపోయారు. కాపులు తమ నాయకుడిగా పవన్ కల్యాణ్‌ను మాత్రమే చూసుకోవడంతో చేసేదేమీ లేక ద్వితీయ స్థాయి నాయకులుగా ఉండిపోవడానికి వారంతా సిద్ధపడ్డారు. అధికారం కోసం ఈ మూడు కుటుంబాల మధ్య మొదలైన పోరు కులాల కుంపట్లను రాజేస్తోంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నంత మాత్రాన సగటు కమ్మవారికి ఒరిగేదేమిటి? అలాగే జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే రెడ్లు అందరూ లాభపడరు కదా? పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అయితే కాపులలో పేదరికం అమాంతం పోదు కదా? ఈ విజ్ఞత లేకపోవడంతో ప్రతిదీ వివాదమవుతోంది. సామాజిక కోణంలో సమస్య అవుతోంది. విచిత్రం ఏమిటంటే, ఈ మూడు సామాజిక వర్గాలలో కులాంతర వివాహాలు జరుగుతుంటాయి. కాపులు రెడ్డి%–%కమ్మలను పెళ్లి చేసుకుంటున్నారు. కమ్మ వాళ్లు రెడ్డి%–%కాపులను చేసుకుంటున్నారు. రెడ్లు కూడా అంతే. వియ్యం అందుకోవడానికి లేని అభ్యంతరం కలిసి మెలసి సాగిపోవడానికి ఎందుకో అర్థం కాని విషయం. ఈ మూడు కుటుంబాలకు చెందినవారు ఇతర కులాల మద్దతు లేకుండా అధికారంలోకి రాగలరా? కడుపు నింపని కులం కోసం, ఈ మూడు కుటుంబాల కోసం కొట్టుకోవడాన్ని ఏమనాలి?

# మొంథా తుపాను..

మొదటి పేజీ తరువాయి

**శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు రెడ్ అలర్ట్**

"ప్రతి గంటకూ తుపాను కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలి. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి. కాల్వ గట్లు పటిష్ఠం చేసి పంటలకు నష్టం జరగకుండా చూడాలి. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలి. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## కాకినాడ వద్ద తీరం దాటనున్న మొంథా తుఫాన్

మొదటి పేజీ తరువాయి

ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు వారికి అవసరమైన ఆహారం, రక్షిత తాగునీరు, పాలు, ఔషధాలు సమకూర్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు, గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని ప్రజలకి తెలియ జేయాలని సూచించారు పవన్ కల్యాణ్. ప్రజలు ఎలాంటి ఆందోళనకి గురికాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొంథా తుపాను తీరం దాటే సమయంలో గాలుల తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యుత్ స్తంభాలు పడిపోయే అవకాశం ఉంటుందని తెలిపారు. తుపాను దృష్ట్యా విద్యుత్ స్తంభాలు ఒకవేళ పడిపోతే వాటి పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, రోగుల వివరాలు తెలుసుకొని.. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని దిశానిర్దేశర చేశారు. 24 గంటలూ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

## ఆట డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ రేవంత్ రెడ్డి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు బాకీ పడిన రూ.24 వేలు ఎంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీని నెరవేరుస్తారని చెప్పారు. కోకాపేటలోని తన నివాసం నుంచి ఎర్రగడ్డకు, అక్కడి నుంచి తెలంగాణ భవన్ వరకు హరీశ్ రావు ఆటోలో ప్రయాణించారు. అనంతరం మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. రైతులు, చిరు ఉద్యోగులు, మహిళలు, ఆటో డ్రైవర్లు కావచ్చు.. అందరూ ఆవేదనలో ఉన్నారు. ఆటో డ్రైవర్ల పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంది. పేరుకి ఉచిత బస్సు అన్నారు, మహిళలకు ఫ్రీ అన్నారు. మొగోళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నారు. టికెట్ రేట్లు పెంచి కుటుంబం మీద భారం వేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదుసార్లు బస్ చార్జీలు పెంచింది. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్‌కి వచ్చి సినిమా నటులకంటే ఎక్కువ యాక్టింగ్ చేశారు. చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో మెట్ల మీద కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారు. నిరుద్యోగులను వాడుకొని ఓట్లు, డబ్బులు తీసుకొని.. నిరుద్యోగ యువతీ యువకులను వదిలేశారు. నాడు రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి ఇదే యూసఫ్‌గూడా జూబ్లీహిల్స్‌లో ఆటో ఎక్కి ఆటో కార్మికులకు అరచేతిలో వైకుంఠం చూపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.12 వేలు ఇస్తామని చెప్పారు. ఆటోనగర్, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఆటోనగర్ అసలే లేదు. ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచుతామని పత్తా లేదు. ఇస్తామన్న రూ.12 వేలకి దిక్కు లేదు. రాష్ట్రంలో ఉన్న 5 నుంచి 6 లక్షల ఆటోలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్క ఆటోకు రూ.24 వేలు బాకీ పడింది. ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.ముఖ్యమంత్రి, మంత్రులు వాటాల కోసం తన్నుకుంటున్నారు. వాటికోసం పైసలు ఉన్నాయి. కానీ ఆటో కార్మికులకు నెలకు రూ.1000 ఇవ్వడానికి లేవా?. రేవంత్ రెడ్డి నెల నెల మూటలు మోస్తూ ఢిల్లీకి కప్పం కడుతున్నాడు. ఆటో డ్రైవర్లు అంటే ఎందుకు అంత చిన్న చూపు. లక్ష కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తున్నాం, లక్ష కోట్లతో ఫోర్త్ సిటీ నిర్మిస్తానంటున్నావు. కానీ ఆటో డ్రైవర్లకు నెలకు రూ.1000 ఇవ్వలేవా రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. మరోసారి రాహుల్ గాంధీ హైదరాబాద్ వస్తే శంషాబాద్‌లో ఆటోలతో నిరసన తెలుపుతాం. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆటో కార్మికుల బాధ తెలవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. వెంటనే బాకీ పడ్డ రూ.24 వేలు ప్రతి ఆటో డ్రైవర్‌కి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రూ.3 లక్షలు ఫీజు పెంచితే మద్యం టెండర్లపై రూ.3 వేల కోట్లు ప్రభుత్వానికి వచ్చాయి. అందులో నుంచి రూ.1500 కోట్లు ఆటో కార్మికులకు ఇచ్చి వారిని కాపాడాలని డిమాండ్ చేచేశారు. ఇప్పటివరకు 161 మంది ఆటో కార్మికులు చనిపోయారు. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. తప్పకుండా మిమ్మల్ని కాపాడుకుంటాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆటో కార్మికులు ఎక్కడ ఉన్నా కాంగ్రెస్‌ని ఓడించేలా పనిచేయండని పిలుపునిచ్చారు.

## గేట్లు, స్ప్యూయిజ్‌లు, సక్రమంగా పనిచేసేలా చూడండి

మొదటి పేజీ తరువాయి

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఈ స్దాయి నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలు జారీ చేశారు. గేట్లు, స్ప్యూయిజ్‌లు, సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. చెరువులు, కాల్వగట్లు కోతకు గురైతే తక్షణమే మరమ్మతులు చేయాలని ఆజ్ఞాపించారు. దిగువకు నీరు విడుదల చేసే ముందు, సమీప నీటి ప్రవాహ ప్రాంత ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు మార్గనిర్దేశర చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షకు కడా స్పెషల్ కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకి తుపాను నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకోని, బుడమేరు డైవర్షన్ ఛానెల్‌పై నిరంతర నిఘా ఉంచాలని దిశానిర్దేశర చేశారు. వెలగలేరు రెగ్యులేటర్ నుంచి ఎనికేపాడు యూటీ వరకు విజయవాడ నగర పరిధిలో.. పాత బుడమేరు సమీప ప్రాంతంలో నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించాలని ఆదేశించారు. ఎర్ర కాలువ, యనమదురు డ్రైన్, బురద కాలువ, సుద్ద వాగు, ఏలేరు రిజర్వాయర్, రైవాడ కాలువ వంటి వాటిపై నిరంతరం నిఘా పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పోలీస్, విద్యుత్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్, శాఖలతో ఎప్పటికప్పుడూ సమన్వయం చేసుకోవాలని మంత్రి నిమ్మల రామానాయుడు సూచనలు చేశారు.

## పత్తిలో తేమ 12 శాతం మించకుండా చూసుకోవాలి: మంత్రి తుమ్మల

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పత్తి విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతం దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. పత్తిలో తేమ 12 శాతం మించితే.. కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదన్నారు. కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ రాశామని.. పత్తి రైతులకు మద్దతు ధర దక్కేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు వివరించారు.

# డిజిటల్ అరెస్ట్..

### అత్యంత భయంకరమైన ముప్పు: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

మొదటి పేజీ తరువాయి



పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు.

సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

# మనీవ్యూ'కు టోపీ..

### 3 గంటల్లో రూ.49 కోట్లు దోచేశారు..

మొదటి పేజీ తరువాయి

బెళగావిలోని ఇస్మాయిల్ నుంచి వర్చువల్ ప్రైవేట్ సర్వర్ ను కొనుగోలు చేసి, సైబర్ దాడికి పాల్పడ్డాడు.

రూ.10 కోట్లు ఇవ్వకపోతే మీ కుమారుడిని చంపేస్తాం!

ఈ కేసులో బెంగళూరు కు చెందిన సీసీబీ.. ఇస్మాయిల్‌తో పాటు మహారాష్ట్రకు చెందిన మరో వ్యక్తిని అరెస్టు చేసింది. ఈ రెండో నిందితుడు పేరు మీద ఉన్న నకిలీ ఖాతాకు కూడా డబ్బు బదిలీ అయింది. అలాగే ఇతర బ్యాంక్ ఖాతాల్లోని రూ.10 కోట్లను అధికారులు ఫ్రీజ్ చేశారు. ల్యాప్‌టాప్‌లు, పెన్‌డ్రైవ్‌లను సీజ్ చేశారు. దుబాయ్‌లో ముగ్గురు, హాంకాంగ్‌లో ఇద్దరు అనుమానితులను గుర్తించారు. వారిని పట్టుకునేందుకు అంతర్జాతీయ సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, మనీవ్యూ వంటి యాప్‌లు.. బ్యాంకులు, సర్వర్లతో కమ్యూనికేట్ చేయడానికి అనుమతించే డిజిటల్ ఇంటర్‌ఫేస్‌నే ఏపీఐ అంటారు.

# తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ పేరు..

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ఎంపికయ్యే అవకాశాలున్నాయి. తదుపరి సీజేఐగా ఆయన పేరును ప్రతిపాదిస్తూ సుప్రీంకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ కేంద్ర న్యాయశాఖకు లేఖ పంపారు. ఈ మేరకు అధికారిక వర్గాలు సోమవారం వెల్లడించాయి.సీజేఐ పదవీ విరమణకు నెల రోజుల ముందుగా తదుపరి ప్రధాన న్యాయమూర్తి నియామక ప్రక్రియను ప్రారంభించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ ఏడాది మే నెలలో సీజేఐగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బి.ఆర్.గవాయ్ పదవీకాలం నవంబరు 23తో ముగియనుంది. దీంతో తదుపరి సీజేఐ నియామకం కోసం కేంద్రం ఇటీవల ప్రక్రియను ప్రారంభించింది.

**మేమొస్తే చెత్తబుట్టలోకి వక్ఫ్ చట్టం: తేజస్వి**

సాధారణంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల్లో అత్యంత సీనియర్‌ను ఈ పదవి వరిస్తుంది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ బి.ఆర్. గవాయ్ తర్వాత సుప్రీంకోర్టులో జస్టిస్ సూర్యకాంత్ సీనియర్‌గా ఉన్నారు. ఆయన నియామకానికి రాష్ట్రపతి ఆమోదం లభిస్తే.. 53వ భారత ప్రధాన న్యాయమూర్తిగా నవంబరు 24న ప్రమాణం చేస్తారు. 2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగుతారు. జస్టిస్ సూర్యకాంత్ హరియాణాలోని హిస్సార్ జిల్లాలో 1962 ఫిబ్రవరి 10న మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు.

# మొంథా తుపాను..

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రాష్ట్రం వైపు వేగంగా దూసుకొస్తున్న మొంథా తుపానుపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం చంద్రబాబు (%జష్ట్రుఅఎతీఝమ్ఝఎబ%) టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని పేర్కొన్నారు. కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేయాలన్నారు. పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లాల్లో అత్యవసర వైద్య సేవలు అందించే సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. భవిష్యత్‌లో వచ్చే తుపాన్లను ఎదుర్కొనే విధంగా ఈ కార్యాచరణ ఒక రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం అధికారులకు సూచించారు."పునరావాస కేంద్రాలకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జ్‌లను నియమించాలి. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా, ఎక్కడా కలుషితం కాకుండా చూసుకోవాలి. ప్రభావిత జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించాలి. ఎక్కడా ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలి. జిల్లాల్లో తుపాను రక్షణ చర్యలను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లదే. వాలంటీర్లుగా వచ్చే వారిని సహాయక కార్యక్రమాలకు వినియోగించుకోవాలి. ప్రభుత్వ యంత్రాంగమంతా నిబద్ధతతో పనిచేసి మొంథా తుపానును సమర్థవంతంగా ఎదుర్కోవాలి. మానవ ప్రయత్నంలో ఎలాంటి అలసత్వం కనిపించకూడదు" అని సీఎం పేర్కొన్నారు.

## రైతులకు నష్టం జరగకుండా పంటలు కొనుగోలు చేయాలి: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణకు వర్ష సూచన దృష్ట్యా రైతులకు నష్టం కలగకుండా పంటలు కొనుగోలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఎం ఆదేశాలతో సాయంత్రం కలెక్టర్లతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. పంటల కొనుగోళ్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించనున్నారు. పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతాన్ని దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పత్తిలో తేమ 12 శాతానికి మించకుండా చూసుకోవాలని సూచించారు. అంతకు మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదన్నారు. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశామని.. పత్తి రైతులకు గరిష్ఠ మద్దతు ధర అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

# లింగంపల్లి పురవీధుల్లో ఆకట్టుకున్న స్వయంసేవకుల కవాతు...





**తెలంగాణ తెలుగు వెలుగు శేరి లింగంపల్లి**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శేరిలింగంపల్లి నగర్ స్వయంసేవకుల పథ సంచలన కార్యక్రమం వైభవంగా, స్ఫూర్తివంతంగా, కన్నులపండుగగా, పాల్గొన్నవారికే కాకుండా చూసేవారికి కూడా ఉత్సాహాన్నిచ్చే విధంగా జరిగింది.ముందుగా జరిగిన సమావేశంలో సికింద్రాబాద్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ అచ్చువెల్లి.భాను ప్రకాశ్

తమ వక్త సందేశంలో భాగంగా మాట్లాడుతూ, హిందూ సంఘటన కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభించబడింది అన్నారు. సంఘ్ స్వయంసేవకులకు




క్రమశిక్షణ, దేశభక్తి వంటి ఉన్నతమైన సద్గుణాలు అలవడే విధంగా శిక్షణనిస్తుంది అన్నారు. సంఘం అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక సమాజసేవా కార్యక్రమాలు చేస్తూ వచ్చింది అన్నారు. కన్యాకుమారిలోని స్వామి వివేకానంద స్మారక కేంద్రం, శ్రీశైలంలోని ఛత్రపతి శివాజీ స్ఫూర్తికేంద్రం, అయోధ్యలోని భవ్యమైన శ్రీరామ మందిరం సంఘ కృషివల్లనే నిర్మించబడ్డాయి అన్నారు. తిరుమల పవిత్రత ఏడుకొండలు కాక రెండు కొండలకు పరిమితం చేయాలన్న ప్రతిపాదన, రామసేతు విధ్వంస ప్రతిపాదన సంఘ ఉద్యమాలవల్ల ఆగాయి అన్నారు. సంఘ పనిని సమాజమంతాకలిసి వేగంగా ముందుకు తీసుకువెల్లి భారతదేశాన్ని తిరిగి విశ్వగురువు స్థానంలో నిలపాలన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ విభాగ్ సహకార్యవాహ్ శ్రీ.నారాయణ మూర్తి కూడా పాల్గొన్నారు.తరువాత





గణవేష్ ధరించిన స్వయంసేవక్ లు అందరూ కాళ్ళు, చేతులు ఒకేసారి, ఒకే విధంగా కుదుపుతూ సైనిక కవాతులాగా మనోహరంగా పథసంచలన చేస్తూ, గుల్మోహర్ చౌరస్తా నుడి ప్రారంభము అయి ప్రశాంతి నగర్, బాపు నగర్, గోపీనగర్, నెహ్రూ నగర్ , ఆదర్శనగర్ బస్తీ వీధుల్లో సంచరించారు. సంఘ ఘోష్ లయబద్ధంగా వాదన చేస్తూ పథసంచలనకి అత్యంత ఉత్సాహం ఇచ్చింది. పరమపవిత్ర భగవాధ్వజాన్ని పుష్పాలంకృతమైన వాహనంలో తెచ్చారు. బస్తీవాసులు పూలుచల్లి అడుగడుగునా స్వాగతం పలికారు.

## సొంత గూటిలో కి చేరనున్న బొబ్బ నవత

### - నవంబర్ రెండవ న ముర్థం ఫిక్స్...

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి**



చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డ..బి ఆర్ ఎస్ లో చేరనున్నరు.. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలిసింది నవంబర్ రెండో తేదీన పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి బీజేపీ పార్టీకి రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యదర్శి గా కొనసాగుతున్న చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి రాజీనామా చేశారు. ఈ మేరకు నవత త్వరలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకొనున్నారనరు. కాగా నవంబర్ 2న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఆమె బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు ఆ పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ నుండి చందనగర్ కార్పొరేటర్ గా గెలిచి ఎంతో ప్రజాసేవ చేశారని ఇలాంటి నాయకులు పార్టీలోకి రావడం వల్ల పార్టీ మరింత ప్రతిష్ట పెరుగుతుందని టిఆర్ఎస్ కార్యకర్తలు చర్చించుకోవడం విశేషం

## శెట్టిబలిజ కార్తీక మాస వనసమారాధనలో ఎర్రబెల్లి సతీష్ రావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం వారు నిర్వహించిన శెట్టిబలిజ కార్మిక మాస వనసమారాధన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి రామకృష్ణ, మట్టపర్తి బాలరాజు, సోమశేఖర్, మట్టపర్తి మూర్తి, కొప్పిశెట్టి పేరుశెట్టి, పాండు, సురేష్, సతీష్, రమణ, నాగు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**సనత్ నగర్ (తెలుగు వెలుగు ప్రతినిధి )అక్టోబర్ 27**
ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం బన్సీలాల్ పేట డివిజన్ లోని జబ్బార్ కాంప్లెక్స్ వద్ద ఆయన ఆటో నడిపి ఆటో డ్రైవర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ చేతగాని హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల ను మోసం చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో లక్షలాది మంది ఆటోలు నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు అవుతున్నా నేటి వరకు ఇవ్వలేదని అన్నారు. రెండు సంవత్సరాలకు సంబంధించి 24 వేల రూపాయలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వేధింపుల వలన 161 మంది ఆటో డ్రైవర్లు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు



వారి ఆదాయం తగ్గి కుటుంబాలను పోషించే పరిస్థితి లేక ఇబ్బందుల్లో ఉండగా, ఇష్టానుసారంగా జరిమానాలను విధిస్తూ ఆటో డ్రైవర్లను ప్రభుత్వం వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో, కేసిఆర్ నాయకత్వంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నారని గుర్తు చేశారు. ఎలాగైనా అధికారంలోకి రావాలనే దురాలోచనతో కాంగ్రెస్ పార్టీ మహిళలకు 2500 ఆర్థిక సహాయం, పెన్షన్ ను 4 వేల రూపాయలకు పెంచుతామని అనేక హామీలు మేనిఫెస్టో లో పెట్టి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను అమలు



చేయని కాంగ్రెస్ పార్టీకి ఆటో డ్రైవర్ల కుటుంబాల ఉసురు తగులుతుంది అని హెచ్చరించారు. ఆటో డ్రైవర్ల సమస్యలపై లక్ష ఆటోలతో ప్రదర్శన చేయనున్నట్లు తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ ఆటో డ్రైవర్ల కు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ బిఆర్ఎస్ ఇంచార్జ్ గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ప్రేమ్, లక్ష్మీపతి, సురేష్, కుమార్ యాదవ్, అబ్బాస్, ఆటో యూనియన్ అధ్యక్షుడు విజయ్, సాయి తదితరులు ఉన్నారు.

## కూకట్పల్లి ఏ వి బి పురం సంక్షేమ సంఘం ఎన్నికలు...

### - అధ్యక్ష కార్యదర్శులను అభినందించిన బండి రమేష్...






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్పల్లి డివిజన్ ఏ వి బి పురం సంక్షేమ సంఘానికి జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా పెద్దింటి సింహాద్రి, ప్రధాన కార్యదర్శిగా కలమట వెంకట్రావు విజయం పొందారు. ఈ సందర్భంగా వారు టీ పి సి సి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలువగా ఏ వి బి పురం వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో గెలుపొందిన వారిని అభినందిస్తూ వారిని బండి రమేష్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పి నాగిరెడ్డి, మేకల రమేష్, లక్ష్మయ్య, గోవింద్, ఏవీబీపురం వాసులు ఫల్గుణరావు, చంద్రరావు, లక్ష్మణరావు, పి వెంకట్రావు, ఎస్ వెంకట్రావు, ఎల్లారకేష్, కే రాము, టి ప్రసాద్, ఎస్ జయ రావు, పి పాపారావు, ఆర్ కుమార్, యు రమణ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేత ౹ మిషన్ భగీరథ ప్రకటన

**తెలుగు వెలుగు అక్టోబర్ 27**
సంగారెడ్డి జిల్లా: సింగూరు ఆనకట్ట వద్ద ఉన్న బూసరెడ్డిపల్లి 100 ఎంఎల్డీ నీటి శు ద్ధి కర్మాగారంలో మరమ్మత్తు పనులు జరుగుతున్నందున మూడు రోజుల పాటు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా నిలిపివేయబడుతుంది అని అధికారులు తెలిపారు.ఈ కారణంగా మునిపల్లి, కోహీర్, జరాసంఘం, జహీరాబాద్, మొగుడంపల్లి, సంగారెడ్డి, కంది, సదాశివపేట, కొండాపూర్, తెల్లాపూర్ మున్సిపాలిటీ మరియు పటాన్చెరు మండలాల ప్రజలు ప్రభావితమవుతారు.కాబట్టి సంబంధిత మండలాల ప్రజలందరూ ముందుగానే తగినంత నీటిని నిల్వ చేసుకొని సహకరించవలసిందిగా మిషన్ భగీరథ ఈఈ విజయలక్ష్మి గారు విజ్ఞప్తి చేశారు.

## ఈ వైన్స్ టెండర్ నిలిపివేత

**తెలుగు వెలుగు అక్టోబర్ 27.**
సంగారెడ్డి జిల్లాలో ఓ వైన్స్ టెండర్ ప్రక్రియ నిలిచిపోయింది. మునిపల్లి మండలం తాటిపల్లికి చెందిన షాపు నంబర్ 24కు కేవలం 19 దరఖాస్తులు మాత్రమే రావడమే ఇందుకు కారణం. ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం, ఒక దుకాణానికి కనీసం 20 దరఖాస్తులు రావాల్సి ఉంది. గత ఏడాది 40 దరఖాస్తులు వచ్చిన చోట ఈసారి సంఖ్య తగ్గడంతో, అధికారులు టెండర్ ప్రక్రియను నిలిపివేశారు. దీనిపై జిల్లా వ్యాప్తంగా ఆసక్తికర చర్చ జరుగుతోంది.

## విద్యార్థులు మనోనిబ్బరంగా ఉండాలి

**కామారెడ్డి జిల్లా/అక్టోబర్ 27 తెలుగు వెలుగు**
విద్యార్థులు మనోనిబ్బరంగా ఉండాలి అని కామారెడ్డి పోలీస్ శాఖ వారు వివరించారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం వశిష్ట జూనియర్,డిగ్రీ పీజీ కళాశాలలోపాటలు, మాటల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ మాట్లాడుతూ అబ్బాయిల విషయంలో అమ్మాయిలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్న షీ టీంకు వెంటనే ఫోన్ చేయాలని, బాలబాలికల చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాశాల బృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, యు.శేష రావు , షీ టీం సభ్యులు , డబ్ల్యు. పి.సి సౌజన్య ,పి.సి.స్ భూమయ్య ,వశిష్ట జూనియర్ కాలేజ్ యాజమాన్యం, ప్రిన్సిపల్ ,అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు........

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,మల్లు రవి, నవీన్ యాదవ్ విస్తృత ప్రచారం....





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బలపరుస్తూ సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్ లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, మల్లురవి విస్తృత ప్రచారం నిర్వహించారు. వారితో పాటు గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కుప్పిశెట్టి దినేష్ కుమార్ ఇతర కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తూ ప్రజలకు మరింత చేరువయ్యారన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజల మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని దినేష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

## జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శ్రీ వేంకటేశ్వర వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాల విద్యార్థులు ఉమ్మడి షామీర్పేటకు చెందిన క్రీడాకారులు శనివారం హైకోర్టు కాలనీ కమ్యూనిటీ గ్రౌండ్లో నిర్వహించిన టెన్నిస్ వాలీబాల్ సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎస్ శివకృష్ణ, భీమ్ శంకర్ టెన్నిస్ వాలీబాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనారు. వారిని ప్రధానాచార్యులు డాక్టర్ బానోతు సురేందర్ అలాగే కళాశాల అధ్యాపకులు ఉపాధ్యాయులు పి ఇ టి తదితరులు అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి





**సనత్ నగర్ (తెలుగు వెలుగు ప్రతినిధి ) అక్టోబర్ 27**
ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. సనత్ నగర్ లోని అల్లా ఉద్దిన్ కోటి లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచన మేరకు ఆమ్ స్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్ష శిబిరాన్ని సోమవారం ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో ఆయన కంటి పరీక్షలు చేయించుకున్నారు. పేద ప్రజలు అధికంగా నివసించే ప్రాంతాలలో నిర్వహించే వైద్య శిభిరాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. బస్తీలోని ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా చొరవ తీసుకోవాలని బస్తీ నాయకులకు ఆయన సూచించారు. శిబిరానికి వచ్చిన వైద్యులు, సిబ్బందికి కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు ఖలీల్, శేఖర్, పురుషోత్తం, బస్తీ నాయకులు కరీం లాలా, ఫాజిల్, వైద్యులు శిరీష, లలిత్, సమీరా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
మంగళవారం అక్టోబరు 28 2025

# నిర్మాణాలు నింగికి... నిబంధనలు గాలికి...

## రెచ్చిపోతున్న బిల్డర్లు.. గాడి తప్పుతున్న వ్యవస్థ...

తెలంగాణ తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి...గున్నాల అనిల్ రెడ్డి

- అక్రమ నిర్మాణాల ఆజ్యానికి... అవినీతి బకాసురులు...
- ఆకాశంలో అవినీతి మేడలు అందమైన భవంతులు...
- జోనల్ కమిషనర్ కు పట్టదా... ఏసీ రూమ్ కి పరిమితమా...?
- జిహెచ్ఎంసి నిబంధనలు ఎక్కడ...? పాతరేసినట్లేనా...!
- ఆపితే అంత చూస్తామంటున్న బిల్డర్లు...!
- అధికారుల చేతులు కట్టేస్తుంది ఎవరు...?
- ఏసీబీ వెంటాడుతున్నా డోంట్ కేర్...


















దాగుడుమూతలు దండాకోర్ ఎక్కడ వెలిసిన అక్రమ నిర్మాణాలు అక్కడే గప్ చుప్ అన్నట్లుంది జిహెచ్ఎంసి పట్టణ ప్రణాళిక విభాగం పరిస్థితి...
చెవిటోడి ముందు శంఖం'లా మారిన అధికారుల తీరు చూస్తుంటే జాలేస్తుంది...
చేతులు ముడుచుకు కూర్చున్న ప్రణాళికా విభాగం.
రక్షకులే భక్షకులైతే ఎవరికి చెప్పుకోవాలి? అంటున్న కాలనీ ల సంక్షేమ సంఘాలు, వివిధ పార్టీల నేతలు, ఆరోపిస్తున్నారు.
ప్రభుత్వమా... మేలుకో! అవినీతి అధికారులపై కొరడా ఝుళిపించకుంటే..
ఇక పరిపాలన కుక్క తోక పట్టి గోదారి ఈదినట్లే.... అన్న చందంగా తయారైందని పలువురు వాపోతున్నారు.. మరికొన్ని ప్రాంతాలలో కార్పొరేటర్లు ఎమ్మెల్యేలకు చెందిన బినామీలే బిల్డర్ అవతారమెత్తి అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు అందువల్లనే పట్టణ విభాగం అధికారులు చర్యలు తీసుకోలేక పోతున్నారని ఒకవేళ అక్కడికి వెళితే కార్పొరేటర్ నుండి ఫోన్లు లేక ఎమ్మెల్యే పిఏ లో నుండి ఫోన్లు.. పార్టీకి చెందిన పెద్దల నుంచి వస్తున్నాయని అధికారులు జంకుతున్నారు సాక్షాత్తుగా ఓ అధికారి చెప్పకనే చెప్పారు , తన పేరు ఎక్కడ బయట పెట్టవద్దని చెప్పడం కోసమేరుపు...
ఇంకా కొన్ని నెలల్లో రిటైర్ అవబోతున్నాము. దొరికిన కాడికి దోచుకో ఇదే అవకాశం చివరి రోజులు.. వసూళ్ల రేసులోనే ఉన్నాడు. ', ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినా జిహెచ్ఎంసీ యంత్రాంగం మాత్రం నిశ్శబ్దం. ప్రధానంగా శేరిలింగంపల్లిలోని జోనల్ కార్యాలయం జంట సర్కిల్లో అక్రమంగా వెళు తున్న అక్రమ భవంతులే ప్రత్యక్ష తార్కాణం... అంతా ఒకె మాట.. ప్రతీ స్లాబ్ ఓ రేట్, ప్రతీ సర్కిల్ లో ఓ సీక్రెట్... కానీ ఈ అవినీతి తిమింగలాలు చివరికి ఎవరి చేతిలో బలవుతారో ..? జిహెచ్ఎంసీ చట్టం 1955 బుట్టదాఖలు!
అనుమతి లేని సర్వే నంబర్లో నిర్మాణలు వేలుస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు వాస్తవమేనని నివేదిక ఇచ్చినా విజిలెన్స్ అధికారులు, ఇంటలిజెన్స్ రిపోర్టులు, తేట తెల్లం చేస్తున్నాయి. అయినా అటు చందానగర్ సర్కిల్ శేరిలింగంపల్లి సర్కిల్ లో టౌన్ ప్లానింగ్ విభాగం అంటూ ఉందా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఎందుకంటే ఆ విభాగాలు పూర్తిగా నిర్వీర్యంగా ఉన్నాయి ఆ విభాగం అధికారులకు జీతాలు ఎందుకు ఇస్తున్నారని ప్రజల నుండి సవాలక్ష ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి పనిచేయని వారికి జీతాలు ఎందుకని ప్రశ్నిస్తున్నారు.. ఎన్ని ఫిర్యాదులు చేసిన బుట్ట దాకలే తప్ప ఎక్కడ చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ఒకవేళ ఫిర్యాదు చేస్తే వారి అడ్రస్సు లోకేషన్ ఫోన్ నెంబర్లు పెట్టండి.. చర్యలు తీసుకుంటాం అంటూ నోటీసులు ఇచ్చి వారి వద్ద వసూలు చేసుకుంటాము అన్న విధంగా తయారయింది. టౌన్ లా టౌన్ ప్లానింగ్ విభాగం అంతేకాకుండా ప్రజాప్రతినిధుల నుండి ఒత్తిడిలకు తలంపుతూ బిల్డర్లకు దాసోహం అంటున్నారని బహిరంగంగానే విమర్శలు వినవస్తున్నాయి ఏ అక్రమ నిర్మాణాన్ని చూసిన ఏదో ఒక ప్రజాప్రతినిధి పేరు నాయకుని పేరు చెప్పడం చెడ్డ పేరు తెచ్చుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ నిర్మాణాల విషయంలో జోక్యం చేసుకొని అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# వ్యవసాయ భూములు మాత్రమే తీసుకుంటామంటే ఊకునేది లేదు

- రామయ్యపల్లి గ్రామాన్ని కూడా సింగరేణి సేకరించాలి
- సింగరేణి విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం: మాజీ ఎంపీపీ అరెల్లిదేవక్క కొమురయ్యగౌడ్



**తెలుగు వెలుగు మంథని అక్టోబర్ 27**
రామగిరి: సింగరేణి ఓసీపీ టూ విస్తరణ కోసం సింగరేణి యాజమాన్యం రాజాపూర్ గ్రామంతోపాటు 444 ఎకరాల భూమిని తీసుకుంటామని ప్రతిపాధిస్తున్నట్టు సింగరేణి జీఎం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి ఓసీపీ టూ విస్తరణలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బుధవారంపేట, రాజాపూర్ గ్రామాల పరిధిలోని 708 ఎకరాల వ్యవసాయ భూమిని గతంలో సింగరేణి అధికారులు స్వాదీనం చేసుకున్నారు. దీనిపై రెండు గ్రామాల రైతులు కోర్టుకు వెళ్లగా ఆ భూమిని తిరిగి రైతులకు ఇవ్వడం జరిగింది. తదురపరి 88 ఎకరాలను మాత్రమే తీసుకున్న సింగరేణి అధికారులు.. ఇప్పుడు మరోసారి కుట్రపూరితంగా రాజాపూర్ గ్రామాన్ని మాత్రమే తీసుకుంటామని చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజాపూర్ గ్రామాన్ని తీసుకుంటామని చెప్తున్న సింగరేణి అధికారులు.. రామయ్యపల్లి గ్రామాన్ని తీసుకోకుండా కేవలం రామయ్యపల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ భూములను మాత్రమే తీసుకోవడం వల్ల గ్రామస్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పెద్దంపేట, వన్నూర్, మంగళ్ పల్లి, వీర్లపల్లి, వకీల్ పల్లి గ్రామాల ప్రజలు పడ్డ ఇబ్బందులను కండ్లారా చూసిన మేము ఎట్టిపరిస్థితిలో అటువంటి సమస్యలను ఎదుర్కొనేందుకు సిద్దంగా లేమని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు మా వ్యవసాయ భూమలు సేకరించే ప్రతిపాదనను విరమించుకోవడమో.. లేదంటే మా గ్రామాన్ని సైతం తీసుకుని గ్రామస్థులకు తగు రీతిలో న్యాయం చేయడమో ఏదో ఒకటి చేసే విధంగా అడుగులు వేయాలని హితవు పలికారు. అలా చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ ప్రకటించి సింగరేణి విస్తరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. పోరాటాలు మా ఊరి ప్రజలకు కొత్త కాదని, గతంలో దొరలను,పోలీస్ ను సైతం ఉరికించిన చరిత్ర గ్రామానికి ఉందనే విషయాన్ని సింగరేణి అధికారులు గమనంలోకి తీసుకోవాలని సూచించారు.

# తన కొడుకు రాజ్ కుమార్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి...

- తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి
- మృతుడి తల్లి రాజేశ్వరి ఆవేదన



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని, అక్టోబర్ 27:**
తన కుమారుడు శీలం రాజకుమార్ మృతికి కారణమైన వారిపైన కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని తల్లి శీలం రాజేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని పట్టణం లోని శ్రీపాద కాలనీ కి చెందిన కి చెందినతన కొడుకు మృతికి కారణమైన వారి పేర్ల పై సైతం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు వారి పైన ఎలాంటి కేసులు నమోదు కాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన కొడుకు పై అక్రమంగా కేసు బనాయించి పోలీసులు చితకబాదారని మానసికంగా కృంగిపోయిన తన కొడుకు ఆత్మహత్య చేసుకుని అనుభవించి కన్నుమూశాడని తల్లి వెల్లడించింది తన కొడుకు పై అక్రమ కేసు బనాయించి శునకానందం పొందిన నాయకులపై తాము ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోవడంలేదని ఆమె విమర్శించారు తన కొడుకు ఆత్మహత్య ప్రయత్నం అనంతరం కొన్ని నెలలు హాస్పిటల్లో లక్షలు పెట్టినప్పటికీ తన కొడుకు బతకలేదని ఇప్పుడు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని తమను ఆదుకోవాలని పేర్కొన్నారు తన కొడుకు మృతికి కారణమైన నాయకులలు కొత్త శ్రీనివాస్, గుండా పాపారావు, మూల పురుషోత్తం రెడ్డి లపైన ఇప్పటికైనా చర్యలు తీసుకొని తమకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని ఆమె పోలీసులను వేడుకుంది.

# జర్నలిస్ట్ లకు విరాహత్ అలీ క్షమాపణ చెప్పాలి

- వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి
- టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్



**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్ 27:**
హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయి సహచర జర్నలిస్టులను ఉద్దేశించి టియుడబ్ల్యూజే అధ్యక్షుడు విరాహత్ అలీ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. ఒక జర్నలిస్టు యూనియన్ కు అధ్యక్షుడుగా ఉండి తోటి జర్నలిస్టులను"విషసర్పాలని, బుడ్డర్ ఖాన్ లని, కొన్ని జర్నలిస్టు సంఘాలను బుడ్డ సంఘాలు అంటూ కించపర్చడం సరైంది కాదని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుతాడు బాబురావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్ తదితరులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విషసర్పాలన్నీ ఏకమై తమను ఏమీ చేయలేకపోయారంటూ సోషల్ మీడియాలో తెగ రెచ్చిపోయి మాట్లాడడం జర్నలిస్టులను బాధించినట్లని అన్నారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల సందర్భంగా గెలుపు లక్ష్యంగా అందరూ అవగాహనతో లేదా కూటమిగా ఏర్పడి పోటీ చేయడం సర్వసాధారణం. అలాంటి పరిస్థితుల్లో ప్యానెల్ లో పోటీ చేసినా,స్వతంత్రంగా పోటీ చేసినా గెలుపు ఓటములు సహజమని, అంతమాత్రాన ఓడిపోయిన జర్నలిస్టులను ఉద్దేశించి విరాహత్ అలీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సహించరానిదని వారన్నారు. విరాహత్ అలీ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, సహచర జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ వల్ల జర్నలిస్టులకు ఒరిగిందేమిటో, జర్నలిస్టుల సంక్షేమానికి ఏం చేశారో చెప్పకుండా ఎన్నికల పేరుతో ఒక వర్గం, ఒక యూనియన్ పెత్తనంతో క్లబ్ ను తమ కబంధహస్తాల్లో పెట్టుకొని ఆటాడుతున్నారని ధ్వజమెత్తారు. మంచి వాతావరణంలో జరగాల్సిన ప్రెస్ క్లబ్ ఎన్నికలను గందరగోళం చేసి లక్షల రూపాయలు ఖర్చు పెట్టి రాజకీయం చేయడం, సభ్యులను తప్పుదోవ పట్టించడం బాధాకరమని అన్నారు. నిన్న జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తున్నామని, ఈ నూతన కార్యవర్గం రాబోయే రెండేళ్లలో ఏ ఒక్క రాజకీయ పార్టీకి గానీ,యూనియన్ కు గానీ లొంగకుండా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా

## - పోలీసుల పనితీరుపై అవగాహన సదస్సు








**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లంతకుంట అక్టోబర్ 27**
కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల వారోత్సవం లో భాగంగా ప్రజలకు పోలీస్ శాఖ పనితీరుపై అవగాహన కల్పించి, పోలీస్-ప్రజా సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో సోమవారం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్లో 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని జడ్పీహెచ్ఎస్ ఇల్లందకుంట పాఠశాల పిల్లలతో నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, జమ్మికుంట రూరల్ సీఐ పర్యవేక్షణలో, ఇల్లందకుంట ఎస్సై ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా, పోలీస్ స్టేషన్ పనితీరును వివరించే లి17 వర్టికల్స్, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన లిలిడయల్ 100, మహిళల భద్రత కోసం పనిచేస్తున్న లిలిషీ టీమ్స్, నేరస్తులను గుర్తించే లిలివేలిముద్రల గుర్తింపు వ్యవస్థలి వంటి కీలక అంశాలపై అధికారులు ప్రజలకు వివరించారు.
అంతేకాకుండా, ట్రాఫిక్ ఉల్లంఘనలు-జరిమానాలులి, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు, రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు-వాటిని ఎదుర్కొనే మార్గాలు, ఫిర్యాదుల నమోదు ప్రక్రియ, మరియు చైల్డ్ హెల్ప్లైన్లి సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావచ్చని, చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా నేరాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ కోరారు.

# రాష్ట్రా స్థాయి పోటీలకు తేజస్ విద్యార్థులు




**తెలుగు వెలుగు కరీంనగర్ అక్టోబర్ 27**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి రైఫల్ షూటింగ్ ??/19 పోటీలలో తేజస్ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థి జి.సంజయ్ మొదటి స్థానం, బి.సాయితేజ రెండొవ స్థానం, సాధించారు .పిస్తోల్ ??/19 విభాగంలో బి.సాకేత్ బంగారు పతకం, సాయి చరణ్ వెండి పతకం, జె.నిఖిల్ నాలుగవ స్థానం, రోహిత్ ఐదవ స్థానం కైవసం చేసుకున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. కళాశాల చైర్మన్ సిహెచ్. సతీష్ రావు విద్యార్తులను అభినందించడం జరిగిందనీ తేజస్ తెలిపారు.

తెలుగు-వెలుగు

మంగళవారం అక్టోబరు 28 2025

## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం..

**- దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**
**- మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రైతుల పండించిన చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తామని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ అన్నారు. సోమవారం వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వారన్నారు వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరపాలని, రైతులను ఇబ్బంది పెడితే వెంటనే సమాచార ఇవ్వాలని ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య, డైరెక్టర్లు కత్తి కనకయ్య, దైత కుమార్, విద్యాసాగర్, మాజీ సర్పంచ్ ముడుగే చంద్రశేఖర్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు ముడిగి నరేష్ నాయకులు ఎర్రం రాజు, గుగ్గిళ్ళ సత్తయ్య, గ్రామ ప్రజలు, నాయకులు ఉన్నారు.

## పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తుల అరెస్ట్

**- నగదు స్వాధీనం**
**- వేములవాడ రూరల్ ఎస్ఐ చల్లా వెంకట్రాజం**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి ప్లే కార్డ్స్, 40210 రూ,, నగదు స్వాధీనం చేసుకున్నట్లు వేములవాడ రూరల్ ఎస్సై చల్లా వెంకట్రాజం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు రామ్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, దేవయ్య లను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేడు హుజురాబాద్ కి కేటీఆర్ రాక

**- కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలి**
**- తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్**

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 27**



హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన వర్షిత అనే అమ్మాయి వంగర గురుకుల హాస్టల్ లో ఆత్మహత్య చేసుకున్నందున వర్షిత కుటుంబాన్ని పరామర్శించడానికి మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నారని,హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ పరామర్శకు హుజురాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు మంత్రిని ఏర్పాటు చేయకుండా విద్య వ్యవస్థ పై నిమ్మకు నిరతనట్లుగా వ్యవహరిస్తున్నారని, కనీసం ఇప్పటివరకు ఆ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించకపోవడం చాలా బాధాకరమని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను గాలికి వదిలేసి గురుకులాల్లో చదివే అనేకమంది విద్యార్థుల మరణాలకు కారణమవుతున్న ఈ ప్రభుత్వాన్ని ఎండ కట్టే రోజు వస్తుందని, ఈ సందర్భంగా తెలియజేస్తున్నానని బండ శ్రీనివాస్ తెలిపారు.

## విద్యార్థులకు ఓపెన్ హౌస్ పై అవగాహన సదస్సు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 27:**





గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి స్కూల్ విద్యార్థులకు పర్యవేక్షణలో భాగంగా ఓపెన్ హౌస్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు గోదావరిఖని కమిషనరేట్ సెంటర్ సమీపంలో ఆత్మరక్షణ పద్ధతులు, డాగ్ షో, షీ టీం యొక్క ప్రాముఖ్యత విభాగాలను ప్రత్యక్షంగా చూపించారు. ఈ ఓపెన్ హౌస్ అవగాహన సదస్సులో పోలీస్ కమిషనరేట్ మాట్లాడుతూ ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా నేటి విద్యార్థులే రేపటి దేశ రక్షకులుగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషన రేట్ విభాగంలోని పోలీసుల సహకారంతో విద్యార్థులు ఓపెన్ హౌస్ ను స్వయంగా పాల్గొనడం ద్వారా పూర్తి అంశాలు స్వయంగా అవగాహన పొందారు. పర్యవేక్షణపద్ధతులు డాగ్ షో, షీ టీం తదితర అంశాలను పిల్లలు ఆసక్తికరంగా గమనించి స్వయంగా పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు సమర్థవంతంగా పాల్గొన్నారు. విద్యార్థులకు మంచిభవిష్యత్తు అభివృద్ధికి అందించాలనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు.

# తెలంగాణ పత్తి రైతుల రాష్ట్ర కో కన్వీనర్ గా చెల్పూరి రాము ఎన్నిక

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 27**
జనగామ జిల్లాలో సెప్టెంబర్ 26 తేదీన జరిగిన పత్తి రైతుల రాష్ట్ర సదస్సులో రాష్ట్ర కో కన్వీనర్ గా కరీంనగర్ జిల్లాకు చెందిన చెల్పూరి రాము. ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా కిసాన్ సభ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి సమక్షంలో జరిగింది. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ శోభన్ పాల్గొని ప్రసంగించారు. సోమవారం రోజున జమ్మికుంటలో రాము మాట్లాడుతూ, నా పైన నమ్మకం పెట్టుకొని నన్ను పత్తి రైతుల రాష్ట్ర కోకన్వీనర్ గా రెండోసారి ఎన్నుకున్నందుకు జూలకంటి రంగారెడ్డి కి, మూడు శోభన్ కి వివిధ జిల్లాల పత్తి రైతులకు ప్రతినిధులకు ప్రత్యేక విప్లవ వందనాలు తెలియజేశారు.

**రాష్ట్ర కమిటీ డిమాండ్స్:**
సిసిఐ ద్వారా పత్తికొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి. కాపాస్ కిసాన్ యాప్ అమలు వెనక్కి తీసుకోవాలి
రైతులు పండించిన పత్తి పంటను ఎక్కడైన స్వేచ్ఛగా



విక్రయించే అవకాశం కల్పించాలి..
రైతులు పండించిన పత్తి మ్యాశ్చర్ తేమ తో సంబంధం లేకుండా సిసిఐ కొనుగోలు చేయాలి
పత్తి దిగుమతి పై ఉన్న 11 శాతం సుంకాన్ని కొనసాగించాలి. క్వింటాల్ పత్తికి రూ.10,075 ధర నిర్ణయించాలి.
పత్తి కొనుగోలు బాధ్యత నుండి తప్పుకోవడానికే ధరల వ్యత్యాస పథకం.
పత్తి క్వింటాల్కు రూ. 475, బోనస్ చెల్లించాలి..

**ఉద్యమ కార్యాచరణ**

1.రాష్ట్రవ్యాప్తంగా వర్షాలతో తడిసి ముద్దయిన పత్తి పంటలు – నష్టపరిహారం ఇవ్వాలని పంటల సందర్శన యాత్రలు
2.రాష్ట్రవ్యాప్తంగా సిసిఐ రీజినల్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు నవంబర్ 10 న వరంగల్, నవంబర్ 17న ఆదిలాబాద్ , మహబూబ్ నగర్
3. నవంబర్ 10 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా కపాస్ కిసాన్ యాప్ అమలు వెనక్కి తీసుకోవాలని, యాప్ తో నిమిత్తం లేకుండా సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేయాలని, రైతుల పత్తిని తేమ క్వాలిటీ పేరుతో రిజెక్ట్ చేయకుండా కొనుగోలు చేయాలని సందర్శనలు
కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను సీసీఐని నీరుగారిచే ప్రయత్నాలను రైతాంగంలో ఎండగట్టి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాల లక్కీ డ్రా

**- లిక్కర్ మైనర్లకు విక్రయించవద్దు**
**-నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి**
**-రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
మద్యం దుకాణాల లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ స్పష్టం చేశారు. జిల్లాలో 2025-2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన



టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారు. డిసెంబర్ 1 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు.



ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐలు శ్రీనివాస్, రాజేశ్వర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# బెంగుళూరు బస్సు ప్రమాదంలో సజీవ దహనమైన సంధ్యారాణి చందన

**- మెదక్ ఎంపీరఘునందన్ రావు చొరవతో**
**- వృత్తదేహాలనుస్వగ్రామం శివయ్య పల్లికితరలింపు**
**- అంతిమయాత్రలో పాల్గొన్న**
**- జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి అక్టోబర్ 27**
మెదక్ జిల్లా మండలం శివాయిపల్లి గ్రామానికి చెందిన తల్లి సంధ్యారాణి కూతురు చందన గత మూడు రోజుల క్రితం హైదరాబాద్ నుండి బెంగళూరు వెళుతుండగా మార్గమధ్యమంలో ఒక బైక్ బస్సును ఢీకొని మంటలు చెలరేగి సజీవ దహనం అయిన విషయం అందరికీ తెలిసిందే మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవిని రఘునందన్ రావు చొరవతో ఆదివారం రాత్రి స్వగ్రామమైన శివాయిపల్లి గ్రామానికి మృతదేహాలు తీసుకురావడం జరిగింది. సోమవారం నాడు వారి అంతక్రియల్లో పాల్గొని తధానంతరం హవేలీ ఘనపూర్ మండలం కుచనపల్లి గ్రామంలో భోజన్న గారి నరేందర్ రెడ్డి తల్లి



స్వర్గస్తులైనారనితెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శుక్రవారం నాడు తెల్లవారుజామున ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బస్సు అనుకోకుండా మంటలు చిరవేగడంతో బస్సులోని ప్రయాణిస్తున్న 20 మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారని అందులో ఇద్దరూ మన జిల్లాకు చెందిన వారని తెలుసుకున్న జిల్లా వాసులు కంటతడి పెట్టనీ వారే లేరనీ ఆయన అన్నారు మెదక్ ఎంపీ రఘునందన్ రావు చొరవతో వారి స్వగ్రామమైన శివాయపల్లికి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు మాయ శంకర్ మండల అధ్యక్షులు బెండే వీణ నాయని ప్రసాద్ హవేలీపాల్గొన్నారు ఘన్పూర్ మండలం అధ్యక్షుడు శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, సారా లక్ష్మణ్ గౌడ్ మండల దళిత మోర్చా అధ్యక్షులు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలి

**- మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి**
**- విద్యార్థులతో కూర్చొని పలు అంశాలపై చర్చ**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. కోడి గుడ్లపై స్టాంప్ ఉండేలా చూసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు కింద కూర్చుని మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి



గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. పర్యావరణ, భవిష్యత్ ప్రణాళికలు, అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణలో 9 వ తరగతి విద్యార్థులకు బయో సైన్సులోని ఫోటో సింథసిస్ పై వివరించారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని డీఈవోను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్శనలో కేజీబీవీ ఎస్ఓ శ్యామల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలనీ ధర్నా నిర్వహించిన

# ప్రభుత్వాలు మారిన విద్యార్థుల తలరాతలు మాత్రం మారడం లేదు

- రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి అక్టోబర్ 27**

మెదక్ జిల్లారామాయంపేట శాఖ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బండారి ప్రశాంత్ మాట్లాడుతూ మెదక్ జిల్లా రామాయంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు కళాశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు విద్యను కొనసాగించలేకపోతున్నారని అన్నారు దాదాపు 150 మంది విద్యార్థులు ఉంటే



దానిలో 50 మంది మహిళ విద్యార్థులు ఉన్నారు 50 మంది విద్యార్థులు కూడా ఒకటే వాష్రూమ్ని వాడడం జరుగుతుందని అన్నారు విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేక సెకండియర్

ఇయర్ చదివి విద్యార్థులు బయట కూర్చునే పరిస్థితి రామాయంపేట డిగ్రీ కళాశాలలో ఏర్పడిందని అన్నారు విద్యార్థులు తాగడానికి త్రాగు నీరులేక ఇబ్బందులు పడుతున్నారు అలాగే అటెండర్లు లేక అటెండర్లు చేయాల్సిన పని కూడా కళాశాలలో ఉన్నటువంటి లెక్చరర్స్ విద్యార్థులు చేసుకోవాల్సిన దుస్థితి రామయంపేట్ లో ఏర్పడిందని అన్నారు వెంటనే స్థానిక ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు అలాగే విద్యాధికారులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పైన దృష్టి సారించి వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నటువంటి సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు పరిష్కారం అయ్యేంతవరకు ఏబీవీపీ ఉద్యమాల్ని ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అర్జున్ ఆదర్శ్ కళాశాల అధ్యక్షులు దీక్షిత్ కార్యకర్తలు శివ కిరణ్ భరత్ నవదీప్ భరత్ సింగ్ నవదీప్ ప్రశాంత్ రోహిత్ సన్నీ సమీర్ తదితరులు పాల్గొన్నారు

# హాలో విద్యార్థి చలో కలెక్టరేట్

- బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 27**

జమ్మికుంట మండల టౌన్ అధ్యక్షులు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో హాలో విద్యార్థి చలో కలెక్టరేట్లో భాగంగా జమ్మికుంట మండలంలో ఉన్నటువంటి పలు విద్యాసంస్థల్లో ఉన్న విద్యార్థులను కలిసి మాట్లాడటం జరిగింది ఈ సందర్భంగా బిఆర్ఎస్వి విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ 8000 కోట్ల బకాయిలను విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ గత ప్రభుత్వం మంజూరు చేసిన టోకెన్లను కూడా ఇవ్వకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత చదువులకు దూరం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేట్ విద్యాసంస్థలన్నీ ఇబ్బందులకు గురవుతున్నాయి ఇప్పటికే గతంలో రెండుసార్లు డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యాలు బందుకు పిలుపునివ్వడం జరిగింది. భవిష్యత్తులో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే నవంబర్ 3వ తారీఖు మళ్లీ బందుకు పిలుపునివ్వడంతో పేద మధ్యతరగతి



విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఉన్నత చదువులను అధ్యయనం చేయడంలో ఇబ్బందులకు గురవుతున్నారు రాష్ట్రంలో ఆప్కారి శాఖకు మంత్రి నియమించిన రేవంత్ రెడ్డి విద్యాశాఖకు ఎందుకు మంత్రి నియమించకుండా తన వద్దనే ఉంచుకున్నాడు విద్యను భ్రష్టువర్తించే విధంగా తన నిర్ణయాలు ఉన్నాయని వైన్స్ టెండర్లకు అనుమతులు ఇచ్చే రేవంత్ రెడ్డి పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ఎందుకు విడుదల చేయట్లేదని విద్యార్థి సంఘ నాయకులు మండిపడ్డారు అసెంబ్లీ సాక్షిగా 500 కోట్ల విడుదల చేస్తానని చెప్పి దసరా దీపావళి పండుగ సందర్భంగా 1300 కోట్లు విడుదల చేస్తానని మళ్లీ మాట తప్పి విద్యార్థులకు తీరని అన్యాయాన్ని నిరాశని మిగిలేచాడు చీటికిమాటికి క్యాబినెట్



సమావేశాలు పెట్టుకుంటూ వారి కమిషన్ల కోసం గొడవలు పెడుతూ రోడ్లెక్కి సోషల్ మీడియాలో చెక్కలు కొట్టడం తప్ప విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆలోచన నిర్ణయం తీసుకోపోవడం సిగ్గుచేటు విద్యార్థులకు ఓట్లు లేకపోవచ్చు కానీ వారి తల్లిదండ్రులకు ఓట్లు ఉన్నాయని ఓట్ల సీట్ల రాజకీయం చేస్తే తప్పకుండా భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డినీ హెచ్చరించడం జరిగింది అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులను వెనక్కి తీసుకోవాలని ఇప్పటికైనా వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే రిలీజ్ చేయాలని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు హరీష్ వర్మ అప్పని, ఆవుల తిరుపతి యాదవ్, జవ్వాజి అనిల్, వోల్లాల శ్రీకాంత్ ,నాగరాజు ఎండి రహిమాన్ విద్యార్థులు పాల్గొన్నారు

## సుమారు 80 సంవత్సరాల చరిత్ర ఉన్న శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయం లో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని నిత్యం ప్రత్యేక పూజలు దీపారాధనలు

- ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపిన
- ఆలయ కమిటీ సభ్యులు

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి అక్టోబర్ 27**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామపంచాయతీలో వెలిసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం సుమారుగా 80 సంవత్సరాల క్రితం నిర్మించబడినటువంటి దేవాలయం అని దేవాలయానికి ప్రత్యేకత ఎంతో ఉందని ఇక్కడికి వచ్చిన భక్తులు శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకుని వారు కోరుకున్న కోరికలను నెరవేర్చే అతిప్రతిష్టపవిత్రమైన దేవాలయం అని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి ప్రతి సోమవారం నాడు అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని ప్రత్యేకంగా కార్తిక మాసాన్ని పురస్కరించుకొని దీపారాధన కార్యక్రమాన్ని ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల 8 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కార్తీక మాసంలోనే కాకుండా 16 సంవత్సరాల నుండి ప్రతి సోమవారం నాడు అన్నదాన కార్యక్రమాన్ని





నిర్వహిస్తున్నామని వారు తెలిపారు భక్తులకు ఆ భగవంతుని దయ ప్రేమ కృపలు కలిగే విధంగా ప్రతి సోమవారం నాడు పలు భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడానికి ముందుకు వస్తున్నా అన్నదాన దాత ప్రభువులకు శ్రీశ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దయ దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుతున్నామనిప్రతి భక్తునికి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు







తీసుకోవాలని కోరుతున్నామని వారు తెలిపారు ప్రతి నెలలో అమావాస్య పౌర్ణమి నాడు రాత్రి వేళలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని నిన్నటి సోమవారం నాడు అన్నదాతలు అంగడిపేట బిక్షపతి గౌడ్ కానిస్టేబుల్ యశ్వంత్ మానేపల్లి గీత కొండల్ అనే భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని కి వచ్చి విజయవంతం చేశారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు

# ఘనంగా నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు, తన సేవలు ఆదర్శప్రాయం...

**- మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు ప్రజాకవి తత్వవేత్త బ్రహ్మశ్రీ డాక్టర్ నాగుల సత్యం గౌడ్...**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 27**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ నిస్వార్థ సేవలు ఆదర్శప్రాయమని మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు ప్రజాకవి రచయిత తత్వవేత్త బ్రహ్మశ్రీ డాక్టర్ నాగుల సత్యం గౌడ్ పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని అవంతి కన్వెన్షన్ మీటింగ్ హాల్లో విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ కు పట్టు శాలువా కప్పి, ఆధ్యాత్మిక కవిత సారపు జ్ఞాపకను, బొకే అందజేసి కేకు తో పాటు సీటును తినిపించారు. ఈ సందర్భంగా సత్యం గౌడ్ మాట్లాడుతూ ... విజయ్ కుమార్ తన దగ్గరికి



పేదవారు ఎవరు వచ్చిన తనకు తోచిన సహాయం చేస్తూ, సేవా భావమే జీవిత లక్ష్యంగా ఎంచుకున్న విజయ్ కుమార్ సేవలు అభినందనీయం అన్నారు. తన హయాంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గా హుజురాబాద్ పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మంచి పేరు తెచ్చుకోవడం గర్వకారణం అన్నారు. నాయకులంతా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించినప్పుడే నాయకులుగా మంచి పేరు తెచ్చుకోవడం అవుతుందన్నారు. స్వార్థానికి పాల్పడక మంచి మానవత్వాన్ని పెంపొందించే దిశగా, ప్రతి మనిషి నడుచుకొని మానవ జన్మ ను సార్థకం చేసుకోవాలని సత్యంగాడు పిలుపునిచ్చారు. వ్యాధి లాంటి స్వార్థం వదులుకోవడంలోనే లోక కళ్యాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, సిపిఐ నాయకులు శ్రావణ్, మలుగూరి ప్రభాకర్, బొడ్డు సంజయ్, తునికి వసంత్, నందగిరి శ్రీనివాస్, కూడుతాడి బాబురావు, వెంకటస్వామి సాయిల రాజు, జడల సమ్మయ్య, బండ నవీన్, చందు తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారం అక్టోబరు 28 2025కాకతీయ విశ్వవిద్యాలయ పరిశోధనా స్కాలర్‌కు సోషల్ వర్క్‌లో పిహెచ్‌డి అవార్డు ప్రదానం



**తెలుగు వెలుగు బ్యూరో చీఫ్ వరంగల్ అక్టోబర్ 26**

సోషల్ వర్క్ విభాగానికి చెందిన రీసెర్చ్ స్కాలర్ బత్తినీ వాణి సోషల్ వర్క్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) డిగ్రీకి అర్హత సాధించినట్లు కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల కంట్రోలర్ కార్యాలయం ప్రకటించింది. "తెలంగాణ రాష్ట్ర ఐటీడీఏలోని ఏటూరునాగారంలో కోయ తెగ మహిళలలో ఆరోగ్యాన్ని కోరుకునే ప్రవర్తన – ఒక అధ్యయనం" అనే ఆమె డాక్టరల్ థీసిస్ ఏటూరునాగారం ప్రాంతంలోని కోయ గిరిజన మహిళల ఆరోగ్య సంరక్షణ విధానాలు ప్రవర్తనా అంశాలను అన్వేషిస్తుంది. వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయంలోని సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విసి ప్రొఫెసర్ టి. రమేష్ (రిటైర్డ్) పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిగింది.శ్రీమతి వాణి పిహెచ్‌డి అర్హతలను విజయవంతంగా పూర్తి చేసినట్లు పరీక్షల కంట్రోలర్ అధికారికంగా ప్రకటిస్తూ ప్రెస్ నోట్ విడుదల చేశారు. నోటిఫికేషన్ కాపీలను రిజిస్ట్రార్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), యూనివర్సిటీ న్యూస్ ఇతర సంబంధిత అధికారులకు రికార్డు ప్రచురణ కోసం పంపారు.ఈ విజయం కాకతీయ విశ్వవిద్యాలయం విద్యా నైపుణ్యం సామాజిక పరిశోధనలకు, ముఖ్యంగా గిరిజన సమాజ సంక్షేమ రంగంలో నిరంతర సహకారాన్ని హైలైట్ చేస్తుంది.

## జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 27**

జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ ప్రారంభించారు. చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని దింపుకోవాలని కోరారు. ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు, మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలన్నారు. తూకం వేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయగానే 24గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. ఎ గ్రేడ్ మద్దతు ధర రూ.2389, సాధారణ రకం రూ.2369 ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పుల్లూరు స్వప్న, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లిరాజేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, ఎరబెల్లి రాజేశ్వర్ రావు, మార్కెట్ డైరెక్టర్, మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం, సీఈఓ రవీందర్, ఏఓ ఖాదర్ హుస్సేన్, రైతులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.





## శ్రీ రాయ రావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ను అకస్మాత్కంగా తనిఖీ చేసిన

- ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి అక్టోబర్ 27**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోశ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వెల్దుర్తి సోమవారం నాడు ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి కళాశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ కళాశాలలో అన్ని తరగతులను పరిశీలించడం విద్యార్థులతో మాట్లాడడం జరిగిందని విద్యార్థులకు పలు సూచనలు ఇవ్వడం జరిగిందని వార్షిక పరీక్షలు ఫిబ్రవరి లో నిర్వహించడం జరుగుతుందని కావున విద్యార్థులందరూ ఇప్పటినుండి రోజు కష్టపడి చదివి పరీక్షలకు సిద్ధం కావాలని తెలియజేయడం జరిగిందని విద్యార్థులకు ఏమైనా అర్థం కానటువంటి అంశాలు ఉంటే అధ్యాపకులు అడిగి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని తెలిపారు అలాగే ప్రాక్టికల్ పరీక్షలకు సిద్ధం కావాలని ఉదయం సాయంత్రం స్టడీ అవర్ కి విద్యార్థులు హాజరై కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరుతున్నానని ఆమె తెలియజేశారు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులు విద్యార్థులకు చురుకైన విద్యను చెప్పే విధంగానే వారు వ్యవహరించాలని ఆమె ఉపాధ్యాయులకు కూడా సూచనలు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు అధ్యాపక బృందం నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు



## ఉత్తర భారతీయులకు చెరుకు పంపిణీ చేసిన మాదిరి ప్రిథ్వీరాజ్.

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**

ఉత్తర భారతీయులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ ఛట్ పూజ పండుగ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలోని ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో మాదిరి ప్రిథ్వీరాజ్ ఉత్తరాది ప్రజలకు చెరుకును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు ఇక్కడ నివసిస్తూ పరస్పర స్నేహభావంతో జీవిస్తుండడం గర్వించదగ్గ అద్భుతమన్నారు. అందరి సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం ఎఃడ్నీఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ కృషి చేస్తోందని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం ఉత్తర భారతీయ సోదర సోదరీమణులందరికీ ఛట్ పూజ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ ఛట్ పర్వదినం అందరికీ ఆరోగ్యం, ఆనందం, అభివృద్ధి చేకూర్చాలని ఆకాంక్షించారు.



## మృతిని కుటుంబానికి పరామర్శ దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట అక్టోబర్ 27**



గత కొద్దిరోజుల క్రితం ఇల్లందకుంట మండలం మర్రివానిపల్లి గ్రామంలో జిల్లెల్ల మల్లారెడ్డి అనారోగ్యం తో చనిపోగా శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు పరామర్శించి మల్లారెడ్డి కుటుంబాన్ని వారి కొడుకు జలెందరుకు ప్రగాఢ సానుభూతి నీ తెలియజేశారు. మనోధైర్యం కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి ధర్మకర్త పరమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి , గోపాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు వీరారెడ్డి, రాజీ రెడ్డి,భూంరెడ్డి మైనారిటీ నాయకులు పాషా తదితరులు పాల్గొన్నారు.

## అనవసర కరెంటు స్తంభాల స్థాపనను నిలిపివేయండి

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 27:**




గోదావరిఖనిలో బాల్కనీల ధ్వంసం, అనవసర కరెంటు స్తంభాల స్థాపనను నిలిపివేయండని న్యూ ఇండియా పార్టీ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ జె.వి. రాజు కోరారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరిఖని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత రెండేళ్లుగా అభివృద్ధి పేరుతో స్థానిక పాలకులు, మున్సిపల్ అధికారులు స్థానిక వ్యాపారుల జీవనోపాధిని నాశనం చేస్తూ, వారి ఆస్తులను కూల్చివేస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు వీధి దీపాల పేరుతో ఇండ్ల బాల్కనీలను ధ్వంసం చేసి, 40 అడుగుల ఇనుప స్తంభాలను స్థాపించి, అధిక వోల్టేజ్ త్రీ-ఫేస్ కరెంటు సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, ఈ చర్యలు ప్రజల ఆస్తులకు, జీవన భద్రతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయన్నారు. అభివృద్ధిని మేము స్వాగతిస్తామనీ, కానీ ప్రజల ఆస్తులను, ప్రాణాలను పణంగా పెట్టే ఈ చర్యలు అభివృద్ధి కాదన్నారు. ముఖ్యంగా లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ వీధుల్లో ఈ ఇనుప స్తంభాల స్థాపన ప్రజలలో తీవ్ర ఆందోళన కలిగిస్తోందనీ, ఇండ్లకు చాలా సమీపంలో అధిక వోల్టేజ్ వైర్లు వేయడం అత్యంత ప్రమాదకరం. రేపు ఏదైనా ప్రమాదం సంభవిస్తే, దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? రక్షణ చర్యలు లేకుండా ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదన్నారు. ఇనుప స్తంభాలను తక్షణం తొలగించి, రోడ్డు మధ్యలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, లేదంటే, అండర్‌గ్రౌండ్ కేబుల్ కనెక్టివిటీని అమలు చేయాలని, (అమరావతి, ఫ్యూచర్ సిటీ హైదరాబాద్ లాగా), బిల్డింగ్ కి పోల్ కి డిస్టెన్స్ మైంటైన్ చేయడం లేదనీ, అది మైంటైన్ చేయాలన్నారు. ప్రజల భద్రత కంటే ఏదీ ముఖ్యం కాదు. ఈ విషయంలో సానుకూల చర్యలు తీసుకోకపోతే, పాలకులు, అధికారులు ప్రజల ఆస్తులను, జీవనోపాధిని, ప్రాణాలను లాక్కునేందుకు కుట్రలు పన్నుతున్నారని భావించక తప్పదన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను మేము సమర్థిస్తాము, కానీ ప్రమాదకర చర్యలను అంగీకరించలేమనీ, దూరదృష్టితో ఆలోచించి, తగిన చర్యలు చేపట్టాలని న్యూ ఇండియా పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అశోక్ వేముల, గంట భవిత, ములుగు వెంకటేష్, జనగామ లక్ష్మీనారాయణ, తిరుపతి రెడ్డి, జనగామ తిరుపతి, విక్రమ్ సింగ్, ఆర్.ఎస్.వి. పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ల్యాండ్రీ షాప్ ప్రారంభోత్సవం చేసిన

**- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.**





**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి అక్టోబర్ 27**

మెదక్ జిల్లాశివంపేట మండలం ఉసిరికపల్లి గ్రామం లో చాకలి యాదగిరి నూతనంగా నిర్మించిన ఐరన్( ల్యాండ్రి) షాప్ ప్రారంభించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, ఆయనసొంత నిధుల నుండి 5000 రూపాయలు తన అవసరాల నిమిత్తం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉన్నటువంటి రాజకీయ పరిస్థితులను బట్టి యువత తన సొంత కాలపై నిలబడే ప్రయత్నాలలోనే ఉండాలని ఎంత చదివిన ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయో రావో అనే పరిస్థితులు నేటి రాజకీయంలో అవలంబిస్తున్నాయని స్వయంకృషితో కుల వృత్తులే కానీ ఇతర వృత్తులపై ఆసక్తి ఉన్నవారు తమకు నచ్చిన వృత్తిని ఎంచుకొని జీవనాన్ని సాగించాలని లేని పక్షంలో కుటుంబ భారం మోయలేని పరిస్థితులు ఎరుపడవచ్చునని కుటుంబ జీవిత భారం ఎక్కువ కాకముందే యువత ఆలోచించుకొని బ్రతుకు మార్గంలో నడవాలని ఎవరిపై ఆధారపడకుండా తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన తెలియజేశారు నేటి సమాజంలో యువత ఏదో ఒక పని చేస్తేనే సరైన మార్గంలో ప్రయాణిస్తాడు ఎటువంటి పనులు లేక రోడ్లపై తిరిగితే ఆ యువకునికి లేనిపోని వక్ర మార్గం పై దృష్టి సారించి తన జీవితాన్ని నాశనం చేసుకోవడమే తప్ప ఆ వ్యక్తి చేసేది ఏమీ ఉండదని మానవుని పుట్టుక పుట్టి ఏదో ఒక వృత్తి లో జీవనం సాగించాలనేతపన ప్రతి ఒక్కరికి ఆలోచన ఉంటే జీవితంలో ఎటువంటి ఒడిదుడుకులు ఎదురైనా విజయం సాధించగలమని ఆయన తెలియజేశారు

ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కృష్ణా రావ్, బి సి సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి, నర్సింహ రెడ్డి,ధర్మేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రావ్, యూత్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్,నర్సింహా రెడ్డి,చాకలి గోపాల్,కృష్ణా,శ్రీహరి,రాజు,నవీన్, నిరుడి కృష్ణా,మన్నే సత్తి,సాదుల అశోక్,ప్రసాద్ గౌడ్,నల్ల బాలరాజు,పోతారాజ్ నరేందర్, సురేందర్,భాను వడ్ల,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆకట్టుకున్న ఓపెన్ హౌస్..





**- ఆయుధాల పనితీరును విద్యార్థులకు వివరించిన పోలీసు అధికారులు**

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 27**

హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆకట్టుకున్న ఓపెన్ హౌస్.. - ఆయుధాల పనితీరును విద్యార్థులకు వివరించిన పోలీసు అధికారులు

పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ కి సంబంధించిన ఓపెన్ హౌస్ కార్యక్రమం హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ మాధవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.విద్యార్థులకు పోలీసులు ఉపయోగించే వివిధ పరికరాల గురించి అవగాహన నిర్వహించారు. అనంతరం ఏసిపి మాధవి మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల క్రైమ్ లకు సంబంధించిన అవగాహన ఏర్పాటు చేశామని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించిన అవగాహనను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని అన్నారు.

అలాగే పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 6 గంటలకు సైకిల్ ర్యాలీ కార్యక్రమం ఉంటుందని, హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి రాజపల్లి మీదుగా హుజురాబాద్ చౌరస్తా వరకు ఉంటుందన్నారు. అలాగే ఈనెల 30న హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ సిపి గౌస్ ఆలం పాల్గొననున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ సిఐ కరుణాకర్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సీఐ రామకృష్ణ, రూరల్ సీఐ, లక్ష్మీనారాయణ, హుజురాబాద్ ఎస్సైలు యూనస్ అహ్మద్ అలీ, రాధాకృష్ణ, సైదాపూర్ ఎస్సై తిరుపతి, పోలీసు సిబ్బంది తో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు

## రామగుండం కు పూర్వ వైభవం తీసుకొని వస్తాం

**- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 27:**



రామగుండం నగరానికి పూర్వవైభం తీసుకుని వస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ సింగరేణి, ప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గడిచిన రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం నుండి దాదాపు 800 కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం మంజూరి చేయించినట్లు ఆయన చెప్పారు. మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేసి రామగుండంను మెడికల్ హబ్ గా తీర్చిదిద్దనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతోపాటు ప్రభుత్వం నిధులతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను నిర్మించి ఎడ్యుకేషనల్ హబ్ గా మారుస్తామన్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతాన్ని రూరల్ ఏరియాలకు అనుసంధానం చేస్తూ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. కమర్షియల్ కాంప్లెక్స్ లు నిర్మించి వ్యాపార అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సహకారంతో 1ఐ800 రామగుండం బి పవర్ హౌస్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. సింగరేణి, ఎన్టీపీసీ సంస్థలకు అనుబంధం పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధిని ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై బూరద జల్లుతున్నారని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అసహనం వ్యక్తం చేశారు. వందల కోట్లతో అభివృద్ధి చేస్తుంటే ఎమ్మెల్యే తట్టెడు మట్టి తీయలేదని అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అభివృద్ధిలో కొంతమందికి స్వల్ప నష్టం కలిగినా, దీర్ఘకాలికంగా మెజారిటీ ప్రజలకు లాభం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని, రామగుండం పూర్వ వైభవం కోసం కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, సోషల్ మీడియా విభాగం తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ ఓపెన్ హౌస్..

**- పోలీసు విధులపై ప్రత్యక్ష అవగాహన**
**- విద్యార్థుల ను ఆకట్టుకున్న డాగ్ స్క్వాడ్ ప్రదర్శన**
**- సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త ఉండాలి...**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 27:**







పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా సోమవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా పాల్గొని మంచిర్యాల డిసిపి భాస్కర్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంచేందుకు గోదావరిఖని పట్టణంలోని వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 1000 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబందించిన పోలీసు చట్టాల గురించి, పోలీసు విధులపై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి, సైబర్ నేరాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్, భరోసా, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ల పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా ఈరోజు కమిషనరేట్ హెడ్ క్వార్టర్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పోలీసులు కేవలం నేరస్థులను పట్టుకోవడానికే కాదు, సమాజంలో శాంతి భద్రతలు, చట్టపరమైన అవగాహన పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. దానిలో భాగంగా ప్రతి విద్యార్థి పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, సమాజంలో భద్రత ఎలా సాధ్యమవుతుందో తెలుసుకోవాలని సూచించారు. దీనిలో విద్యార్థిని విద్యార్థులకు ప్రజల రక్షణ, భద్రత, మహిళ భద్రత, నేరాల నియంత్రణ నేరస్థుల పట్టుకోవడం కోసం పోలీసులు చేస్తున్న విధుల గురించి అవగాహనా కల్పించడం జరిగింది. అదేవిదంగా ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో,సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. పోలీసు చట్టాలు పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రాంగ్ రూట్లో వస్తే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి. తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి షీ టీమ్స్ పని తీరు, ఉండే వివిధ యాప్ ల గురించి అవగాహన కల్పించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. స్నిఫర్ డాగ్స్ తమ ప్రతిభతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు, పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం కలిగించే లక్ష్యంతో కమీషనరేట్ పోలీస్ చేపట్టిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఆర్ ఏసిపి ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రామగుండము సిఐ ప్రవీణ్ కుమార్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాం ప్రసాద్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ ఐ లు దామోదర్ శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్, షీ టీమ్స్ ఎస్ఐలు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు పోచలింగం, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటి కార్తీక సోమవారం భక్తుల రద్దీ

**- రాజన్న, భీమన్న ఆలయాల్లో పూజలు**
**- భీమేశ్వరాలయంలో ఏర్పాట్లపై భక్తులను అడిగి తెలుసుకున్న ఈవో**
**- ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు**







**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం తో పాటు భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భీమేశ్వరాలయ సమీపంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు భక్తులు చెల్లించారు. అభిషేకాలు, గండా దీపం, నిత్య కళ్యాణం, చండీ హెూమం, సత్యనారాయణ వ్రతాలు, లింగార్చనలు వంటి పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు. ఉసిరిచెట్టు కింద కార్తీక దీపాలు వెలిగించి, భక్తి శ్రద్ధలతో దీపారాధనలు చేశారు. ప్రతి కార్తీక సోమవారం శ్రీ స్వామివారికి, అనుబంధ పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు,అభిషేకాలు, లింగార్చనలు ఆలయ అర్చకులు వేదపండితులు వేదమంత్రాల మధ్య ఘనంగా నిర్వహించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా చూడాలని ఈవో ఆలయ సిబ్బందికి సూచించారు. భీమేశ్వరంలో ఏర్పాటుచేసిన వివిధ సౌకర్యాల గూర్చి భక్తుల అభిప్రాయాలు ఈవో స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

# ధర్మారం మండలం ఎమ్మార్పీఎస్ కన్వీనర్ మహేష్ కో కన్వీనర్ అభిలాష్ లను నియమించిన రాష్ట్ర , జిల్లా నాయకత్వం

**తెలుగు వెలుగు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల్ అక్టోబర్ 27**

పెద్దపెల్లి జిల్లాలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది ఈ సమావేశానికి పెద్దపెల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మరియు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మరియు పెద్దపల్లి కో ఇంచార్జ్ ఏకు శంకర్ అధ్యక్షతన జరిగిన పెద్దపెల్లి జిల్లాలోని 14 మండలాల నుండి ఎమ్మార్పీఎస్ అధ్యక్ష కార్యదర్శులు మరియు నాయకులు పెద్ద ఎత్తున ఈ సమావేశానికి హాజరైనారు ఈ సమావేశంలో ధర్మారం మండలం నుండి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది నూతన ఎమ్మార్పీఎస్ ధర్మారం మండలం శాఖ కన్వీనర్ గా కమ్మరా?న్పేట గ్రామానికి చెందిన ఇరుగురాల మహేష్ ని ఎన్నుకోవడం జరిగింది అలాగే కో కన్వీనర్ గా ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన నెరవట్ల అభిలాష్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి రాష్ట్ర నాయకత్వం సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మరియు మండల ఇన్చార్జిగా మద్దునాల మల్లేశం ని నియమించడం జరిగిందని ఇరుగు రాళ్ల మహేష్ తెలిపారు మమ్మల్ని నూతనంగా మండల కన్వీనర్ గా మరియు కో కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు రాష్ట్ర జిల్లా నాయకత్వానికి మా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించినందుకు మేము ఇరువురం సమాజాభివృద్ధికి సంఘ అభివృద్ధికి ఎమ్మార్పీఎస్ అభివృద్ధికి అందరి సహకారంతో నిరంతరం శాయశక్తుల పనిచేస్తామని ఎల్లవేళలా ప్రజల సహకారం ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు ఈ



కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మద్యం లాటరీలో మూడు దుకాణాలు


**తెలుగు వెలుగు/అక్టోబర్ 27. స్టాఫ్ రిపోర్టర్.**



సంగారెడ్డి పట్టణానికి చెందిన రాజేశ్వర్కు మద్యం లాటరీలో అదృష్టం వరించింది. సంగారెడ్డిలోని జేఆర్ గార్డెన్లో 24 దుకాణాలకు నిర్వహించిన టెండర్లో రాజేశ్వర్కు 1, 3, 8వ నంబరు గల మూడు మద్యం దుకాణాలు దక్కాయి. ఒకేసారి మూడు దుకాణాలు దక్కడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# ఓపెన్ స్కూల్లో ప్రవేశాలకు గడువు పొడిగింపు

**తెలుగు వెలుగు/అక్టోబర్ 27/కే యాదయ్య**



సంగారెడ్డి జిల్లాలో ఓపెన్ స్కూల్ విధానంలో పది, ఇంటర్ తరగతుల్లో ప్రవేశాలకు గడువు ఈనెల 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ వెంకటస్వామి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మండలంలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# తెలంగాణ ఖో ఖో జట్లకు అల్లం స్వప్న శుభాకాంక్షలు

### కాంస్య పతకం సాధించిన పురుష, మహిళా జట్లను ఘనంగా సత్కరించారు

**తెలుగు వెలుగు: హైదరాబాద్**




ఈనెల 24 నుండి 26 వరకు కర్ణాటక రాష్ట్రంలోని దవనగిరి జిల్లాలో జరిగిన 31వ దక్షిణ భారత జాతీయ స్థాయి సీనియర్ ఖో ఖో ఛాంపియన్‌షిప్ లో కాంస్య పతకం సాధించిన తెలంగాణ రాష్ట్ర పురుషుల, మహిళా జట్లను కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద అల్లం స్వప్న దేవి స్వాగతించి, బొకేలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా బెస్ట్ డిఫెండర్ అవార్డు అందుకున్న గుగులోత్ దినేష్ ని కూడా ప్రత్యేకంగా సత్కరించారు. తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ సెక్రటరీ నాతి కృష్ణమూర్తి మాట్లాడుతూ, జట్లకు ట్రాక్ షూట్స్, ప్లేయింగ్ కిట్లు, షూస్ అందజేసిన అల్లం బాలకిషోర్ రెడ్డి - స్వప్న దేవి దంపతుల సహకారం ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఖో ఖో క్రీడాభివృద్ధికి మద్దతు ఇవ్వాలని కోరారు. కాంస్య పతకం సాధించిన క్రీడాకారులు, కోచ్‌లు బొజ్జం రంజిత్, డీ. స్వాతి, మేనేజర్లు మనుపాటి రమణ, గుండా అనిల్ రాజ్ లను, అలాగే కోచింగ్ క్యాంపు ఇన్‌చార్జ్‌లు కోట రాంబాబు, వీరగోని స్వప్న లను తెలంగాణ టెక్నికల్ ఆఫీసియల్స్ రాజారావు, రమేష్ యాదవ్, కోట రాంబాబు లతో కలిసి తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్ అభినందించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా అక్టోబర్ 27**



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్, బుర్ర రాములు గౌడ్, ఆధ్వర్యంలోని పాలకవర్గ సభ్యులు అనంతరం మండలంలోని నంచర్ల గ్రామంల ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ రాములు గౌడ్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు సెంటర్లో తాము పండించిన వరి ధాన్యమును విక్రయించాలని దళాలను నమ్మి మోసపోవద్దు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఓరగాల శ్రీను నంచర్ల తాజా మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్లా విజయ భాస్కర్ తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యాంసుందర్ మల్లారెడ్డి మల్యాల ఎల్లయ్య బుర్ర రమేష్ బుర్ర తిరుపతి సంపత్ గౌడ్ రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలల్లో ప్రారంభమైన సమ్మేటివ్-1 పరీక్షలు

**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగు/అక్టోబర్ 27.**



సంగారెడ్డి జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సమ్మేటివ్-1 పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులు ఈ పరీక్షలు రాస్తున్నారు. ఈనెల 30వ తేదీ వరకు జిల్లాలోని 864 ప్రభుత్వ, 295 ప్రైవేటు పాఠశాలల్లో పరీక్షలు జరుగుతాయని జిల్లా విద్యాధికారి (డీఈఓ) వెంకటేశ్వర్లు తెలిపారు. పరీక్షల అనంతరం పేపర్ల వాల్యుయేషన్ ఉంటుందని పేర్కొన్నారు.

# సంగారెడ్డి కలెక్టరేట్లో ప్రజావాణి

**తెలుగు వెలుగు/అక్టోబర్ 27.**




సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. అదనపు కలెక్టర్ మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్ పద్మజారాణి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను వారు ఆదేశించారు. కార్య క్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డొంగ్లి మండలం లింబూర్ గ్రామం లో మన జుక్కల్

**తెలుగు వెలుగు, జుక్కల్ ప్రతినిధి 23, అక్టోబర్**



నియోజకవర్గం శాసన సభ్యులు గౌరవనీయులు తోట లక్ష్మీకాంత్ రావు ఆదేశానుసారం , ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ చేయడం జరిగింది . అందుకు లబ్ధిదారు శ్రీమతి నాగర్ బాయ్ మారుతి మేన్ వార్ హర్షం వ్యక్తం చేసినారు, ఈ కార్యక్రమం లో పురుషోత్తం పటేల్ శివ రెడ్డి తో పాటు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు వీరభద్ర సంగన్న మరియు తుకారం పటేల్ సక్కన్ వార్ తుకారం విట్టల్ సింగారి విట్టల్ విట్టల్ గుత్త తుకారం మానెవర్ మామిడి వారి గంగారం రఘు అన్న తొట్కర్ శంకర్ పి రాజి శంకర్ , గ్రామ సెక్రెటరీ శశికాంత్ సర్ తో పాటు Dnpal గ్రామ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కొమ్మాల గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ ప్రహారి గోడ నిర్మాణానికి శ్రీకారం

**తెలుగు వెలుగు: గీసుగొండ**



కొమ్మాల గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆలయ ప్రహారి గోడ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ గోడ నిర్మాణం కోసం దాతగా అల్లం బాల కిషోర్ రెడ్డి ముందుకు వచ్చి, సుమారు రూ.3 లక్షల వ్యయంతో ఈ పుణ్యకార్యాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముఖ్య అతిథులుగా అల్లం మార్ రెడ్డి, వీరగోని రాజ్‌కుమార్, రాదం భారత్ హాజరై, ఆలయ అభివృద్ధి కార్యక్రమాన్ని మరింత శోభాయమానంగా మార్చారు. ఈ కార్యక్రమంలో కొమ్మాల గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, దాతృత్వం చూపిన అల్లం బాల కిషోర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# బిసి జె ఏ సి మండల కమిటీ ఎన్నిక

**తెలుగు వెలుగు అక్టోబర్ 27**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం బీసీ జేఏసీ కమిటీ ని నియమించారు జనాభాలో 70 శాంతం ఉన్న బీసీ లు సమాజంలో రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని నియోజకవర్గం గ్రామాల అభివృద్ధిలో ముందు ఉండాలి అని నియోజకవర్గం బీసీ జేఏసీ అధ్యక్షులు పెద్దగొల్లా నారాయణ తెలిపారు ఝరాసంగం మండలం నూతన బీసీ జేఏసీ అధ్యక్షులు నర్సాపూర్ గోపాల్ ఉపాధ్యాక్షులు కొల్లూర్ దిగంబర్ లక్ష్మణ్ పాండుప్రధాన కార్యదర్శి చిల్కపల్లి మల్లేశం మండల కార్యదర్శులు కిష్టయ్య సంగన్న జేఏసీ సలహాదారులునర్సింలు సుధాకర్ పాండరి సంగమేష్నియామకం అయ్యారు కార్యక్రమంలో జహీరాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షులు పెద్దగొల్లా నారాయణ గోపాల్ దిగంబర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# జాతరలో ఇల్లు, భూములు కోల్పోయిన ఆదివాసులకు పరిహారం తప్పనిసరి

### - సిద్ధబోయిన సురేందర్

**తెలుగు వెలుగు**



సమ్మక్క సారలమ్మ జాతర ప్రధాన కార్యదర్శి, ఆదివాసుల జేసీ కన్వీనర్ సిద్ధబోయిన సురేందర్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు.ఆయన మాట్లాడుతూ,"సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల కారణంగా రోడ్డు విస్తరణలో ఇళ్లు,స్థలాలు కోల్పోయిన ఆదివాసు కుటుంబాలకు తప్పనిసరిగా తగిన పరిహారం చెల్లించాలి"అని డిమాండ్ చేశారు.అలాగే పంట నష్టంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆదివాసులకు రెండో విడత పంట నష్టం పరిహారం ఇప్పటికీ అందలేదని,ఆ మొత్తాన్ని జాతర ప్రారంభానికి ముందే అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నవంబర్ 3న ఎటూరునాగారంలో జరగనున్న "చలో ఎటూరునాగారం%-%ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం"కు ఆదివాసులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. "ప్రభుత్వం వెంటనే స్పందించి పరిహారం చెల్లించకపోతే,ఆదివాసులు ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తారు"అని సురేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన సురేందర్ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ జేఏసీ కన్వీనర్ ఉకే రవి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు చందా మహేష్,ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు ధనసరి రాజేష్,అలం వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# నరగోపాలకృష్ణ జిన్నారం మండలం

### - చాట్ పూజలో పాల్గొన్న బొల్లారం ప్రజలు

**తెలుగు వెలుగు/అక్టోబర్ 27/**






"బొల్లారం మున్సిపల్ ఆఫీస్ (పాత మున్సిపల్) ఎదుట, ఈరోజు చెట్టు పూజ సందర్భంగా, పూజ సామాగ్రి, అరటి పండ్లు, పువ్వులు వంటి చిన్న వ్యాపారాలు చేసుకునేవారిని మున్సిపల్ అధికారులు అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న బొల్లారం మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి వెంటనే అక్కడికి చేరుకుని, అధికారులను అడ్డుకుని, ఆ చిరువ్యాపారులకు అండగా నిలబడ్డారు.ఈ సందర్భంగా, చిరువ్యాపారులు ఆనంద్ కృష్ణారెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ, 'మీరు మాకు ఒక దేవుడిలా వచ్చి ఆదుకున్నారు. ఎక్కడ ఏ పేదలకు ఇబ్బంది ఉన్నా, పిలవగానే వచ్చి ఆదుకుంటున్నందుకు మీరు ఎల్లప్పుడూ చల్లగా ఉండాలి' అని మనస్ఫూర్తిగా దీవించి, తమ చల్లని చేతులతో ఆశీర్వదించారు."

# పాఠశాలకు ప్రహరీ గోడ లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

**తెలుగు వెలుగు**




మునిపల్లి ప్రాథమిక పాఠశాల పెద్ద గోపులారం పాఠశాలకు ప్రహరీ గోడ లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు మొత్తం విద్యార్థులు 70 మంది ఉండగా బాయ్స్ 31 గర్ల్స్ 39 ఉన్నారు వెంటనే ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని ఉపాధ్యాయులు గ్రామస్తులు కూర్చున్నారు

# నిరూపయోగంగా బస్టాండ్ స్టాప్పులు రోడ్డుపైనే ప్రయాణికులు ఇబ్బందులు

- బస్టాండ్ ఉన్న ఉపయోగం లేదు
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు
- రోడ్లపైనే బస్సుల నిలుపుదల ట్రాఫిక్ తో ఇబ్బందులు

**తెలుగు వెలుగు అక్టోబర్ 27**



ఝరాసంగం మండలం కేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా ఆర్టిసి బస్టాండ్ నిరూపయోగంగా ఉంది కానీ ఆర్టీసీ అధికారులు దాన్ని పట్టించుకోరు 1997 సంవత్సరంలో అప్పటి శాసనసభ్యులు ప్రారంభించారు బస్సులు రాకపోకము కొనసాగే కానీ అది ఎన్నో రోజులు కొనసాగలేను అప్పటినుంచి ఇప్పటివరకు గత కొన్ని ఆర్టీసీ బస్టాండ్ నిరూపియోగంగా మరియు పిచ్చి మొక్కల తో నిండి అద్వాన స్థితిలో ఉంది ఇప్పటికీ ప్రధాన కోడలు బస్సులో నిలుపుదల చేయడంతో ట్రాఫిక్ సమస్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది గా గురవుతున్నారు ఆర్టీసీకి ఇదంతా నిరుపయోగంగా పిచ్చి మొక్కలతో ఇంత అభిమానం స్థితిలో ఉన్న ఆర్టీసీ అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు విమర్శిస్తున్నారు బస్సును రోడ్డుపై నిలుపుదల చేయడంతో ప్రయాణికులు గుంపులు గుంపులుగా పరిగెత్తడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు ఝరాసంగం మండలంలోని బస్టాండ్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజల కోరుకుంటున్నాను

# మూడు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేత మిషన్ భగీరథ ప్రకటన

**తెలుగు వెలుగు/ అక్టోబర్ 27**




సంగారెడ్డి జిల్లా: సింగూరు ఆనకట్ట వద్ద ఉన్న బూసరెడ్డిపల్లి 100 ఎంఎల్డీ నీటి శుద్ధి కర్మాగారంలో మరమ్మత్తు పనులు జరుగుతున్నందున మూడు రోజుల పాటు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా నిలిపివేయబడుతుంది అని అధికారులు తెలిపారు. ఈ కారణంగా మునిపల్లి, కోహీర్, జరాసంఘం, జహీరాబాద్, మొగుడంపల్లి, సంగారెడ్డి, కంది, సదాశివపేట, కొండాపూర్, తెల్లాపూర్ మున్సిపాలిటీ మరియు పటాన్చెరు మండలాల ప్రజలు ప్రభావితమవుతారు.
కాబట్టి సంబంధిత మండలాల ప్రజలందరూ ముందుగానే తగినంత నీటిని నిల్వ చేసుకొని సహకరించవలసిందిగా మిషన్ భగీరథ ఈఈ విజయలక్ష్మి గారు విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా సేవా కార్యక్రమం

**తెలుగు వెలుగు రొడ్డ శంకర్, అక్టోబర్ 27**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా, వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని సరికేపల్లి గ్రామంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 30 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

**ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ...**
పోలీస్ అమరవీరులు ప్రజల భద్రత కోసం ప్రాణాలను అర్పించారు. వారి త్యాగాన్ని స్మరించుకుంటూ,సమాజంలోని బలహీన వర్గాలకు సహాయం చేయడం ద్వారా వారి ఆత్మకు శాంతి చేకూరుస్తాం అని తెలిపారు.పోలీసు శాఖ కేవలం చట్టం అమలు చేయడమే కాకుండా, ప్రజల మధ్య సానుభూతిని పెంచే కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోందని ఎస్సై పేర్కొన్నారు.కార్యక్రమంలో వాంకిడి ఎస్ఐ మహేందర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# బీసీ లకు చట్టపరంగా 42% రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అక్టోబర్ 27**




తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ లకు ఇచ్చినటువంటి హామీలలో భాగంగా స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు ఇస్తామని మాట ఇచ్చి ఇపుడు కోర్టుల తీర్పు ప్రకారం వీలు కాకపోతే పార్టీ పరంగా ఇస్తామనడం బీసీ లను మోసం చేసినట్లయితది మాకు రావాల్సిన, దక్కాల్సిన వాటా మేమెంతో మాకంత మాకు ఇవ్వాల్సిందే ఆలస్యమైన అవసరమైతే పార్లమెంట్ లో బీసీ లకు 42% చట్టం చేసేవిదంగా కేంద్రం పై ఒత్తిడి చేసి మాకు 42% రిజర్వేషన్లు కల్పిస్తేనే మాకు న్యాయం జరుగుతది లేదని పార్టీ పరంగా ఇస్తాం అంటే ఇతర పార్టీలు ఇవ్వకపోతే బీసీ లకు అన్యాయం జరుగుతది ఇది గమనించి చట్టం ద్వారా మా శాతం మాకు ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలి లేదంటే మరో ఉద్యమం తప్పదు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు

# ఈవో కనుసనల్లోనే జి ప్లస్ త్రీ నిర్మాణాలు ?

- జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులు
- నోటీసులకి పరిమితమైతే చర్యలు తీసుకునేది ఎవరు?
- ఈ ప్రజా పరిపాలనలో పరిపాలన ఉందా ?
- గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలు
- జి ప్లస్ త్రీ నిర్మాణానికి సహకరిస్తున్న ఎంపీ ఓ ఈ ఓ పై చర్యలు తీసుకోవాలి

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27**

బూర్గంపాడు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో సారపాక పంచాయతీ పరిధిలోని ఆర్చి పక్కన మసీద్ రోడ్డులో జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాల జోరు మండల పంచాయతీ అధికారుల అండదండలతో నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నాయి.. గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ జి ప్లస్ త్రీ నిర్మాణాలు పూర్తికావచ్చినాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మండల పంచాయతీ అధికారులు. నోటీసులు అందజేశాము అంటూ ప్రత్యక్షంగానే అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారు. నోటీసులు అందజేసిన తర్వాత మరి ఎటువంటి చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలవదా అని అనుకుంటున్న ప్రజలు.గత కొన్ని నెలలుగా నోటీసులు ఇస్తూనే ఉన్నారు. అసలు అక్రమ నిర్మాణాలు జరిగేటప్పుడు పంచాయతీ మండల అధికారులు నిర్మాణ దారులకు నోటీసులు అందజేస్తారు మరి ఎన్ని నోటీసులు అందజేస్తారు. తర్వాత తీసుకోవాల్సిన చర్యలు ఏంటి అన్నది ఇక్కడ సమస్యగా మారింది. ఎవరు అడిగినా నోటీసులు అందజేశాము అంటున్నారు తప్ప తర్వాత ఎటువంటి చర్యలు తీసుకోవాలి ఎందుకు తీసుకోలేకపోతున్నారు అంతుచిక్కని ప్రశ్న. అంత పెద్ద భవనం పూర్తి కావస్తుంది అంటే మండలాధికారుల అండదండలు లేవంటారని గుసగుసలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ అక్రమ నిర్మాణాలని ఆపాల్సిన అధికారులు వారికి అండగా నిలబడుతూ జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తయ్యే వరకు సహకరిస్తున్నారు. ఇంత పెద్ద అక్రమ నిర్మాణం జరుగుతున్న ఎంపీ ఓ కు కానీ సారపాక పంచాయతీ ఈవో కు కానీ కనిపించ లేదంటారా లేదా ఇంకా ఏమైనా జరిగింటుందా అని చర్చించుకుంటున్న ప్రజలు. జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణానికి సహకరించుతున్న ఎంపీ ఓ లు పంచాయతీ ఈవో ల పై చర్యలు తీసుకోవాలి అని కోరుతున్న ఆదివాసి నాయకులు ప్రజలు. అనుమాతులు లేకుండా నిర్మాణం మొదలుపెట్టిన మొదలుకొని జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తికావచ్చేవరకు అనగా కొన్ని నెలలుగా నిర్మాణం జరుగుతున్న అడ్డుకోకుండా ఏం చేస్తున్నట్టు తెలియాల్సిన ప్రశ్న. మండల పంచాయతీ అధికారులు చేయవలసిన పనులు చేయకుండా జి ప్లస్ త్రీ అక్రమ






నిర్మాణాలకు సహకరిస్తూ వారి నిర్మాణ పనులన్నీ పూర్తయ్యే విధంగా సహకరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహామే లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జి ప్లస్ త్రీ నిర్మాణ దారులకు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని ఎంపీ ఓ , ఈఓ లపై చర్యలు తీసుకోని నిర్మాణాలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్న ప్రజలు. మరి అధికారులు ఈ ప్రజా పరిపాలన ప్రభుత్వంలో ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో ఎటువంటి చర్యలు చేపడుతారు వేచి చూడాల్సిందే.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అక్టోబర్ 27**



హుస్నాబాద్ లో ఏసిపి ఎస్.సదానందం ఆధ్వర్యంలో పోలీసులు, విద్యార్థులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మరుగున పడిపోతున్న సైకిల్ తొక్కడాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సైకిల్ ర్యాలీ నిర్వహించామని ఏసిపి సదానందం తెలిపారు. సైకిల్ తొక్కడం వల్ల పర్యావరణ కాలుష్య నివారణతో పాటు శరీర దారుఢ్యంతో ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. సుమారు 50 మంది విద్యార్థులు పోలీసులతో కలిసి పట్టణ ప్రధాన వీధుల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ కే. శ్రీనివాస్, ఎస్సై లక్ష్మారెడ్డి, బాలుర హై స్కూల్ పిడి ఆర్. శ్రీనివాస్, ఉపాధ్యాయుడు లక్కిరెడ్డి వీరారెడ్డి, హుస్నాబాద్ ఎంఎండి గ్రూప్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సుందరీకరణ నా లక్ష్యం ప్రజల సహకారం అవసరం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధి వెనుకబడిన పరకాల పట్టణం

**తెలుగు వెలుగు: పరకాల**



పరకాల పట్టణ అభివృద్ధి పనులను సోమవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. పట్టణంలోని 1, 2, 12, 13, 14 వార్డులలో సైడ్ డ్రైనేజ్, పారిశుద్ధ్య, రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ, "గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం కారణంగా పరకాల పట్టణ అభివృద్ధి వెనుకబడింది" అని పేర్కొన్నారు. వర్షపు నీటి పారుదల డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచకుండా నిధులను దుర్వినియోగం చేసినందువల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పట్టణాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు ప్రారంభించామని తెలిపారు. డి.పి.ఆర్. వ్యవస్థ ఆధారంగా డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి వ్యవస్థలను వచ్చే 40 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపకల్పన చేశామని చెప్పారు. పరకాల పట్టణాన్ని ఆరు జోన్లుగా విభజించి, జనాభా ఆధారంగా వచ్చిన నిధులను సమర్థంగా వినియోగిస్తున్నామని రేవూరి స్పష్టం చేశారు. మొదటి దశలో 3, 4, 6 జోన్లలో, రెండో దశలో 1, 2, 5 జోన్లలో అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు. "పట్టణ సుందరీకరణ నా ప్రధాన లక్ష్యం. పరకాలను నగరంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలి," అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. అదే విధంగా పరకాలను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, టాస్క్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ వంటి వసతులను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

# నిరుపయోగంగా క్రీడా ప్రాంగణం

**తెలుగు వెలుగు జిల్లా అక్టోబర్:27**



వాంకిడి మండల కేంద్రంలోని బాంబర గ్రామపంచాయతీ పరిధిలో గత ప్రభుత్వ హయం లో నిర్మించిన క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా మారింది, గ్రామీణ క్రీడాకారులను వివిధ క్రీడలలో తమ ప్రతిభను వెలికి తీయడానికి మండలాల వారీగా క్రీడ ప్రాంగణాలలు ఏర్పాటు చేశారు, గిరిజన యువకులు జిల్లా రాష్ట్రస్థాయిలలో తమ క్రీడా ప్రతిమను నిరూపించుకోవడానికి గత ప్రభుత్వం క్రీడ ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని బాంబర నిర్మించిన క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా మారింది, గ్రామీణ క్రీడాకారులకు క్రీడా ప్రాంగణం ఉన్న ఉండి లేనట్టుగా మారింది, ప్రాంగణంలో క్రీడా పోటీలు నిర్వహించి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించవలసిందిగా క్రీడాకారులు కోరుతున్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టూచెత్త వేస్తున్న పట్టించుకోని పంచాయతీ అధికారి

- స్కూలు ప్రక్కన మలమూత్రాలతో పాటు చెత్త వేస్తున్న గ్రామస్తులు
- స్కూల్లో పాఠాలు చెప్పాలంటే దుర్వాసనతో ఉపాధ్యాయులు
- పట్టించుకోని పంచాయతీ అధికారి స్పెషల్ ఆఫీసర్

**తెలుగు వెలుగు/అక్టోబర్ 27.**



మునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద గోపులారం పాఠశాల ప్రక్కన కాలనీవాసులు చెత్త వేయడంతో పాటు మలమూత్రాల విసర్జన చేస్తున్నారు అట్టి విషయాన్ని ఉపాధ్యాయులు స్పెషల్ ఆఫీసర్ మండల ఎంపీడీవో గ్రామ పంచాయతీ అధికారి గారికి తెలియజేసిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది చెత్తచెదారం మురికి ఉండడం వలన పాఠశాలలో చదువు చెప్పడానికి మురికివాసనకు ఇబ్బందిగా ఉంటుందని ఉపాధ్యాయులు తెలియజేయడం జరిగింది ఈ విషయాన్ని వెంటనే జిల్లా అధికారులు మా పాఠశాలను సందర్శించి ఈ యొక్క మురికి చెత్త మల మూత్ర విసర్జన చేస్తున్న స్థలాన్ని ఖాళీ చేయించి చుట్టూ బ్లీచింగ్ పౌడర్ వేసి ఈ సమస్యను పరిష్కరించి. ఈ విషయాన్ని డిపిఓ లేక డి ఎల్ పి ఓ వచ్చి ఈ సమస్యను సందర్శించి మా పాఠశాలకు ఉన్నత అధికారులు సహకరించగలరని ఉపాధ్యాయులు పాఠశాల ప్రేమికులు కోరుచున్నారు

# భారీ వర్షాలకు అధ్వానంగా మారిన రోడ్డు మూలమలుపులో జాగ్రత్త

**తెలుగు వెలుగు అక్టోబర్ 27**



ఝరాసంగం మండలంలోని మేధాపల్లి మరియు ఈదులపల్లి నుండి దిగ్వాల్ వరకు రోడ్డు భారీ వర్షాలకు అధ్వానంగా మారింది ఝరాసంఘం నుండి మేదాపల్లి ఈదులపల్లి చిల్కపల్లి గ్రామాలకు వెళ్లి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నాను మరియు మేధాపల్లి ఊరు అవతల ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మూల మలుపులో ఉన్న ఫ్లైఓవర్ పూర్తిగా మునిగిపోవడంతో కొద్ది భాగం దెబ్బతిన్నది ప్రయాణికులు ఏమనుపాటుగా వెళ్లిన వాగులో పడే అవకాశం ఉంది కాబట్టి జాగ్రత్త

# పత్తి కొనుగోళ్లపై సిపిఐ డిమాండ్

**తెలుగు వెలుగు అక్టోబర్:27**



వాంకిడి మండల సి పి ఐ సమితి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించుకోవడం జరిగింది ఈ సమావేశానికి విచ్చేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరీ చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పత్తి కొనుగోళ్ళు మొదలైన నేపథ్యంలో,పత్తి కొనుగోళ్లను సీసీఐ ద్వారానే రైతుల నుండి కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 'కాపాస్ కిసాన్' యాప్ పైనా రైతులకు అవగాహనలేదని చెప్పరు,స్థానిక వ్యవసాయ అధికారులు దృష్టిసారించి 'కాపాస్ కిసాన్' యాప్ పైనా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు,అనుమతి లేకుండా పుట్ట గొడుగల్ల పుట్టుకొచ్చే దళారుల దుకాణాలు వెలిసి అక్రమంగా కోనుగోలు చెయ్యడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని తెలియజేశారు, అనుమతి లేకుండా పత్తి కొనుగోలు చేసే దళారులు దుకాణాలపైన వ్యవసాయ అధికారులు కానీ మార్కెట్ కమిటీ అధికారులు దృష్టిపెట్టీ దళారులపైన కట్టిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోధూరూపాక మహేష్, వర్కోల్ రాకేష్, బావునే వికాస్, ఇటాన్కార్ తిరుపతి, దార్మే రాకేష్ లు పాల్గొన్నారు.

# మల్లారం కాలనీ మహిళలు రోడ్డు కోసం పోరాటం ప్రజల పక్షాన పండూరి వీరబాబు

**తెలుగు వెలుగు, దమ్మపేట ప్రతి నిధి అక్టోబర్ 27**



సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ నాయకులు పండూరి వీరబాబు మాట్లాడుతూ దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో గత ప్రభుత్వం బీఆర్ఎస్ పేరుకు మాత్రమే అరకొర అక్కడక్కడ రోడ్లు పోసి పని పూర్తి చేశామని ఎక్కడ చూసినా మా పని తనమే కనబడుతుందని సొంత డబ్బాలు కొడుతున్న పరిస్థితులు మరి ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ గవర్నమెంట్ కూడా అదే పనితనాన్ని కనుపరుస్తూ ముందుకు సాగుతుంది వారికి అనుకూలమైన చోట్ల రోడ్లు పోస్తూ ఉన్నారు అవసరమైన చోట మాత్రం పట్టించుకోనని పరిస్థితి కనబడుతుంది ఇంకా చేయవలసిన సిమెంట్ రోడ్లు చాలా ఉన్నాయి దమ్మపేట గ్రామంలో ముఖ్యంగా మల్లారం కాలనీ ప్రజలు రోడ్డు ఎక్కి బాబు మాకు రోడ్డు కావాలని గొంతు ఎత్తి విన్నవిస్తున్న తప్పకుండా చేస్తామని మాటలు చెప్పుకుంటూ దాటేస్తున్న దుస్థితి కనబడుతుంది ఈ విషయమై కాలనీ ప్రజలందరూ రోడ్డు ఎక్కిన పరిస్థితి చూస్తున్నాము వెంటనే రోడ్డు పోయాలని పండూరు వీరబాబు డిమాండ్ మల్లాకాలనీ చర్చి రోడ్డు కొంత ఆగిపోయింది వారం రోజుల కింద ఎమ్మెల్యే దగ్గరికి వెళ్ళినప్పుడు ఆ రోడ్డు పోయమని జె ఈ కి చెప్పాను అన్నారు అయినా కూడా ఆ రోడ్డు వైపు ఒక నాయకుడు కూడా రాలేదు అలాగే మల్లారం కోర్టు వెనకాల రోడ్డు కూడా ఆగిపోయింది వర్షాకాలంలో గుంటలు పడిపోయి కాలినడకన వెళ్లే ప్రజలు వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఈ బీటీ రోడ్డును కూడా పూర్తి చేయాలని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు లోకల్ నాయకులు ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఈ పనులు పూర్తి చేస్తే మంచిదని లేనిపక్షంలో వచ్చే ఎలక్షన్లో ఓటు ద్వారా బుద్ధి చెబుతారని పండూరి వీరబాబు గళమెత్తారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రగతిశీల మహిళా సంఘం గంగాధర నాగమణి సంధ్య కోలా లక్ష్మి గొల్లపల్లి రాధా కొజ్జా దోరగా శ్రీలం శ్రీను, ఇతర కార్యకర్తలు కాలని వాసులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామం లో ఆయుర్వేద వైద్యశాల పని వేళల లో తాళం వేసి మూసివేత

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**




ఆయుర్వేద వైద్యశాల ఎప్పుడు మూసి ఉంటుందో ఎప్పుడు తెరచి ఉంటుందో తెలియక అసహనం తో వెను తిరిగి వెళు తున్న అనారోగ్యం కలిగిన అనిగండ్లపాడు ప్రజలు ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామం లో గల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల తేదీ బీ 27 - 10 - 2025 సోమవారం రోజున డాక్టర్.లేక పోవడంతో పనివేళ లో మూసివేసి తాళం వేసి ఉన్నది వైద్య శాల పని వేళలు తెలియజేసే సమయ పట్టిక ఉండదు ఆయుర్వేద వైద్యశాల వైద్యులు లేక పోవడం తో అనారోగ్యం కలిగిన వాళ్ళు వైద్య శాల కి వచ్చి మూసి వేసి ఉండటం తో అసహనం తో వెను తిరిగి వెళుతున్నారు ఈ ఆయుర్వేద వైద్యశాల ఎప్పుడు తీసి ఉంటుందో ఎప్పుడు మూసి ఉంటుందో అని స్థానిక అనిగండ్లపాడు గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఆయుష్ ఆయుర్వేద ఉన్నతాధికారులు సంబంధిత అనిగండ్లపాడు ఆయుర్వేద అధికారులు సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని స్థానిక అనిగండ్లపాడు గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయం లో ఏసీబీ కి చిక్కిన గ్రామ పరిపాలనధికారి.

**తెలుగు వెలుగు భద్రాది కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27**



భద్రాద్రి కొత్తగూడెం : ఏసీబి డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యం లో ములకలపల్లి లో గ్రామ పరిపాలనధికారి రెడ్ హ్యాండెడ్ గ పట్టివేత.గ్రామ పరిపాలనాదికారి బానోత్ శ్రీనివాస్ నాయక్ పూసుగూడెం వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ కు సంబంబదించి 60 వేలు లంచం డిమాండ్. 40 తీసుకున్నాడు. మిగతా బాలన్స్ 15 వేలు లంచం తీసుకుంటు ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయం లో ఏసీబీ కి రెడ్ హ్యాండెడ్గా దొరికాడు....

# సింగరేణిలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు -2025

**తెలుగు వెలుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27**



సింగరేణి అక్టోబర్ 27( స్కై న్యూస్):సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సింగరేణి సంస్థ ఛైర్మన్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు ఈ నెల 27 అక్టోబర్ నుండి 02 నవంబర్ వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, డిపార్ట్మెంట్లు, సింగరేణి సూపర్ బజార్ లు సింగరేణి విద్యా సంస్థలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. అందులో భాగంగా అక్టోబర్ 27 న సింగరేణి ప్రధాన కార్యాలయము లో జిఎం(ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు అధ్యక్షతన జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డైరక్టర్ డైరక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ విశిష్ట అతిధిగా డైరక్టర్ ఈ%ఉ%ఎం ఎం.తిరుమల రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజిలెన్స్ మన అందరి ఉమ్మడి బాధ్యత అనే నివాదం ఈ సంవత్సరపు విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముఖ్యోద్దేశమని, ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల ప్రారంభానికి ముందు నుండే అనగా ఆగస్ట్ 18 నుండి నవంబర్ 17 వరకు మూడు నెలల పాటు ప్రచార కార్యక్రమాల నిర్వహించుకుంటున్నామని, అందులో భాగముగా అక్టోబర్ 27 నుండి నవంబర్ 02 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు జరుపుకుంటున్నాం అని తెలిపారు. విజిలెన్స్ విభాగం కూడా సింగరేణి సంస్థలో అంతర్భాగమని, ఇది సంస్థలో శ్రేష్ఠతని తీసుకురావటానికి కృషి చేస్తుంది అని మనం మన చేసే ప్రతీ పనిలో నీతి నిజాయితీ, పారదర్శకత అవసరం దాని ద్వారా సంస్థ, రాష్ట్రం దేశం కూడా అభివృద్ధి చెందుతుని అని అన్నారు. సంస్థ లో అందరూ నిబద్ధతతో పని చేయటం ద్వారా సంస్థ భవిష్యత్తు అభివృద్ధిలో భాగస్వామ్యులు అవుతారు అని తెలిపారు. అవినీతికి వ్యతిరేక ప్రచారం లో భాగముగా జరిగే ఈ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని సంస్థలోని ఉద్యోగులందరూ నిబంధనల మేరకు పనిచేస్తూ తమ విధులను నిజాయితీగా, పారదర్శకముగా, అంకితభావముతో నిర్వహించాలని, సంస్థలోని ఉద్యోగులు తమ చుట్టు ప్రక్కల జరిగే అవినీతి అక్రమాలపై ఉదాసీన వైఖరి చూపకుండా, సంబంధిత ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకొచ్చి అవినీతి కార్యకలాపాలను ప్రారంభదశలోనే అరికట్టే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం అడిషనల్ మేనేజర్ విజిలెన్స్ ఎస్డి షాకీర్ మొహినుద్దీన్ విజిలెన్స్ ప్రతిజ్ఞ ను ఉద్యోగులతో చేయించారు. జిఎం(ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిధిగా డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ , విశిష్ట అతిధిగా డైరక్టర్ (ఈ ఎం) ఎం.తిరుమల రావు, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ అధ్యక్షుడు ఎస్.వెంకటా చారి, జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం శ్రీమతి కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, విజిలెన్స్ ఆఫీసర్లు, అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ పిలుపు

**- పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం బొచ్చు కళ్యాణ్**

**తెలుగు వెలుగు: పరకాల**

ఈనెల 30న రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. పరకాల పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యజమానులతో సమావేశమైన ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావించారు.



ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. గత మూడు సంవత్సరాలుగా 8,150 కోట్ల రూపాయల స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు పెండింగ్‌లో ఉన్నాయి" అని తెలిపారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు సర్టిఫికెట్లు పొందడంలో ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఇటీవల ప్రభుత్వం 1,200 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇది విద్యార్థుల జీవితాలతో చేసిన మోసం" అని కళ్యాణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పూర్తి బకాయిల విషయంలో దున్నపోతు మీద వాన పడినట్లు వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం - ABVP రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అక్టోబర్ 26**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పూర్తి బకాయిలను వెంటనే విడుదల చేయాలని దున్నపోతుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల మొండి వైఖరి కారణంగా రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రెండు సార్లు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని బంద్ కు పిలుపును ఇవ్వడం ఏ కాక మరొక సారి బంద్ కి సిద్ధమవుతున్నారు అంటేనే ఈ ప్రభుత్వానికి విద్యావ్యవస్థపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని, ఇప్పటికి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రపోతూ మన రాష్ట్ర బడ్జెట్లో నిధులు లేవంటూ దసరాకు 600 దీపావళికి 600 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చారు కానీ కనీసం ఆ హామీని కూడా పట్టించుకోకుండా వాళ్లు ఇస్తాం అన్న 600 కోట్లు కూడా ఇవ్వకుండా విద్యార్థులను విస్మరిస్తున్నారు ఇప్పటికైనా పూర్తి బకాయిలను చెల్లించి పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సోయి లేదు ఈ రవ్వంత ముఖ్యమంత్రికి మరియు మంత్రులకు, ఇప్పటికే మన రాష్ట్రంలో విద్యార్థులు రోడ్ల పాలయ్యారంటే సగం సగం నిధులు ఇస్తామని చెప్పుతు విద్యార్థులను అడుక్కునేలా చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి పెండింగ్




లో ఉన్న 8300 కోట్ల పూర్తి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల రాష్ట్రంలో మంత్రులను ముఖ్యమంత్రి ఎక్కడికక్కడ అడ్డుకుంటామని అర్ధాంతరంగా మీ ప్రభుత్వాన్ని గద్దెదింపడానికి తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమానికి విద్యార్థి లోకం సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, నగర కార్యదర్శి చరణ్, నగర ఉపాధ్యక్షులు రాజు, రాహుల్, నగర సంయుక్త కార్యదర్శి అంజి, నగర్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ రిత్విక్, సంతోష్, సిద్దు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**

రక్తదానం ప్రాణదానంతో సమానమని ఏసీపీ తిలక్ అన్నారు పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆర్డీవో ప్రారంభించారు ఈ సందర్భంగా పలువురు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల సంరక్షణలో పోలీసులు కీలకమన్నారు పోలీసు అమరవీరుల సేవలను నిరంతరం స్మరించుకోవాలన్నారు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరై ఆరు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన నందిగామ పోలీస్ స్టేషన్ సిఐ వైవిల్ నాయుడు నందిగామ పోలీస్ సిబ్బందికి చదువుకుంటున్న విద్యార్థులకు ప్రతి ఒక్కరికీ ఏసీపీ కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆర్డీవో బాలకృష్ణ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంలో ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం ద్వారా సమాజానికి సేవ చేయడమే కాకుండా అమరవీరుల త్యాగాలను స్మరించడమన్నది కూడా మన బాధ్యత అని అన్నారు అలాగే



పోలీస్ సిబ్బందితో పాటు ప్రజలు విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు ఆర్డీవో బాలకృష్ణ సీఐ వైవియల్ నాయుడు మున్సిపల్ చైర్మన్ కృష్ణకుమారి ప్రభుత్వ హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము మున్సిపల్ కమిషనర్ లోవరాజు పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితర నాయకులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల డ్రా

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు
- బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు,





**తెలుగు వెలుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27**

కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు కోసం నిర్వహించిన డ్రా కార్యక్రమం సోమవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరించి, మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించామని తెలిపారు. అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు లాటరీ విధానంలో డ్రా నిర్వహించామని, ప్రతి దశలోనూ మానవీయ జోక్యం లేకుండా ప్రక్రియను పూర్తిచేశామని పేర్కొన్నారు. కార్యక్రమం మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో, వీడియో రికార్డింగ్‌తో, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజల సమక్షంలో స్పష్టమైన నియమ నిబంధనల ప్రకారం నిర్వహించబడిందని తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొత్తం 3922 దరఖాస్తులు అందగా, 88 దుకాణాల లైసెన్సులు కేటాయించబడ్డాయని కలెక్టర్ వెల్లడించారు. మండలాల వారీగా లైసెన్సుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత కాలవ్యవధిలో లైసెన్స్ ఫీజులు చెల్లించి, షాపుల స్థాపనకు సంబంధించిన తదుపరి చర్యలు పూర్తి చేయాలని సూచించారు.మద్యం విక్రయం విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు, సమయాలు, పరిమితులు తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎక్సైజ్ శాఖ ప్రధాన లక్ష్యం ఆదాయం సమీకరణతో పాటు మద్యం నియంత్రణలో చట్టబద్ధమైన పద్ధతులను పాటించడం అని కలెక్టర్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు, సర్వేలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు.డ్రా కార్యక్రమం ఎటువంటి గందరగోళం లేకుండా, సమగ్రమైన ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించినందుకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరంచంద్ సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ నియోజకవర్గం హంగర్గ గ్రామ వాసి కి ముదిరాజ్ సంగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్నిక అయిన సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా అధ్యక్షులు రాములు

**తెలుగు వెలుగు జుక్కల్ ప్రతినిధి 27 అక్టోబర్**



కామారెడ్డి జిల్లా నూతనంగా ఎన్నికైన పదంపల్లి రాములు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు ముదిరాజ్ సంగం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మన ముదిరాజ్ బిడ్డలకి ఏ ఆపద వచ్చిన క్షణంలో అక్కడ వాలుత అని అయిన ధీమా వ్యక్తం చేశారు ముదిరాజ్ బిడ్డలుకి అన్ని వర్గాల రాజకీయంగా కానీ సామాజికంగా కానీ ఏ విషయం లో అయినా రాణించాలని అయినా ముదిరాజ్ మిత్రులకు మనోధైర్యం ఇవడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ఇంచార్జి జగన్ ముదిరాజ్ గారు, రామ దేవి ముదిరాజ్, నవ్య ముదిరాజ్, స్వరూప ముదిరాజ్,నాగభూషణం సారధ్యంలో మన ముదిరాజ్ సమాజ స్థాపన పటిష్టంగా చేద్దాం అందరూ కలిసి కట్టుగా పని చేసి సమాజ శ్రేయస్సు కీ కృషి చేద్దాం అని గౌరవ ముదిరాజ్ అధ్యక్షులు తెలపడం జరిగింది అదేవిధంగా రాజకీయ రంగం లో ఉన్న నాయకులు కూడా మన ముదిరాజ్ సమాజం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు అని వారు అదేవిదంగా వారి సహకారం చేస్తు సమాజ శ్రేయస్సు కీ కృషి చేసుకుంటూ భవిష్యత్ లో ముదిరాజ్ బిడ్డల తోడు మీ రాజకీయ భవిషత్ కు ఆయుధంగా మలిచి మన ముదిరాజ్ సమాజం అభివృధి కోసం మీకు ఉన్నత స్థాయిలో ఉంచుతాం దానికోసం నిరంతరం మా వంతు కృషి ఉంటది అని జిల్లా అధ్యక్షులు తెలపడం జరిగింది తదనంతరం కామారెడ్డి జిల్లా నా ముదిరాజ్ బిడ్డలు కు మారుమూల జుక్కల్ మండల వాసి అయిన నాకు మీరు అందరూ నా పై నమ్మకం ఉంచి నాకు సహకరించిన నా ముదిరాజ్ బిడ్డలు కి పాదాభివందనాలు

## పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- A4 మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా

**తెలుగు వెలుగు కరీంనగర్, అక్టోబర్ 27**




మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టం చేశారు.జిల్లాలో 2025-2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా ప్రక్రియ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది.జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గాను గీత కార్మికులకు 17, ఎస్సీలకు 9 రిజర్వేషన్ ప్రకారం కేటాయించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్ల స్వీకరణ మొదలుపెట్టి దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించారు. మొత్తం 2,730 దరఖాస్తులు వచ్చాయి. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి.కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి వి. శ్రీనివాస రావు, ఎక్సైజ్ సీఐలు, ఎస్ ఐ లు పాల్గొన్నారు.

## మడికొండ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

- విద్యార్థుల్లో పోలీస్ వ్యవస్థపై అవగాహన పెంపు లక్ష్యం

**తెలుగు వెలుగు: మడికొండ**




అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీస్ ఆదేశాల మేరకు, సెంట్రల్ జోన్ డీసీపీ అంకిత్ ఐపీస్ సలహా ప్రకారం, కాజీపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో, మడికొండ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ నేతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు. మడికొండ బాయ్స్, గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, వారికి పోలీస్ కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. పోలీసులు చేసే విధులు, స్టేషన్‌లో ఉండే జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ ఇండెక్స్, సన్నిహిత రిజిస్టర్, రైట్ గేర్ పరికరాలు, విహెచ్ఎఫ్ సెట్లు వంటి రికార్డులు, పరికరాలను విద్యార్థులకు చూపించారు. ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ మాట్లాడుతూ, “పోలీస్ స్టేషన్ అనేది ప్రజలకు భయంకరమైన స్థలం కాదు. ఏ సమయంలోనైనా ప్రజలు, విద్యార్థులు సహాయం కోసం రావచ్చు” అని చెప్పారు. అలాగే బాల్య వివాహాలు, ఈవ్ టీసింగ్, గుట్కా, గుడుంబా, గాంబ్లింగ్ వంటి సామాజిక దుష్ప్రవర్తనలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆన్‌లైన్ నేరాలపై విద్యార్థుల్లో జాగ్రత్తలు తీసుకోవాలనీ, ప్రమాదం వచ్చినప్పుడు వెంటనే 1930 లేదా డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం ఎస్ హెచ్ ఓ ఆఫీస్, సన్నిహిత రూమ్, రైటర్స్ రూమ్ లను విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్‌తో పాటు ఎస్ ఎస్ఐ లు రాజ్‌కుమార్, రామ్మోహన్, పోలీస్ సిబ్బంది మరియు సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**తెలుగు వెలుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 27**



సింగరేణి అక్టోబర్ 27( ):కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయంలో సోమవారం న విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి.సంస్థలో పారదర్శకత, జవాబుదారీతనం సత్ప్రవర్తన పెంపొందించుట అనే లక్ష్యముతో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించబడుతున్న విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా మన సింగరేణి సంస్థలో అక్టోబర్ 27 నుంచి నవంబర్ 02 వరకు ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా మన కొత్తగూడెం ఏరియాలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏరియా జనరల్ మేనేజర్, ఎం. షాలేం రాజు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సింగరేణి ఉద్యోగులందరూ నీతి, నిజాయితీ నిబద్ధతతో పని చేయాలని అన్నారు. సింగరేణిలో ఐటి ఆధారిత సిస్టమ్స్ ద్వారా అవినీతికి తావులేకుండా నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. అలాగే కొత్తగూడెం ఏరియా లో ప్రతి ఒక్కరూ లాలూచి పడకుండా, కచ్చితమైన నియమ నిబంధనలు పాటిస్తూ అవినీతి నిర్మూలనకు కృషి చేస్తూ సంస్థ పురోగాభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రతీ ఫైల్ ను కూడా అలసత్వంతో ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిస్తూ కొత్తగూడెం ఏరియాని అవినీతి రహిత ఏరియాగా తీర్చిదిద్దాలని అందుకు అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి సంస్థకు ఉత్పత్తి, లాభాలు, భద్రత, సంక్షేమంతో పాటు సంస్థలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శికంగా అవినీతి రహితముగా విధులు నిర్వహించడం అత్యంత ముఖ్యమైన అంశమని అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

## నేడే పంచలింగాల శివాలయంలో బ్రహ్మోత్సవాలు

- ఉత్సవాల్లో పాల్గొన్న అతిరథ మహారథులు
- భక్తుల కోసం సకల ఏర్పాట్లు పూర్తి

**తెలుగు వెలుగు/ఆత్మకూర్**



భక్తిశ్రద్ధలతో కోరి కొలిచే భక్తులకు కొంగు బంగారం పంచలింగాల మహాదేవ స్వామి పూజలు చేసిన భక్తులకు కోరికలు నెరవేరుతున్నాయి. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచలింగాల శివాలయం వెయ్యి సంవత్సరాలు పూజలందుకొని శిథిలా వ్యవస్థ చేరుకోవడంతో భక్తులు దాతల విరాళాలతో పునర్నిర్మాణము పూర్తిచేసుకుంది. గత సంవత్సరం కార్తీక మాసంలో అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవాలతో పాటు బ్రహ్మోత్సవాలు జరిగాయి. ఈ కార్తిక మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 28 నుంచి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభోత్సవం అవుతున్నాయి. వేద పండితుల పర్యవేక్షణతో వేదమంత్రోచరణలతో ఉదయం వినాయకునికి పంచ అమృతాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం గోపూజ, వేద స్వస్తి, ఏకాదశి రుద్రాభిషేకం, మహా మృత్యుంజయ హోమం హైదరాబాద్కు చెందిన వేద పండితులు చేత నిర్వహించబడతాయి. ఉదయం 5 గంటల నుంచి పంచలింగాలకు నిరంతరం అభిషేకాలు భక్తుల చేత నిర్వహించబడతాయి. సాయంత్రం 6 గంటలకు శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడును. భక్తులందరికీ మహన్న ప్రసాదం తో పాటు రకరకాల నైవేద్యాలు తీర్థప్రసాదలను వితరణ చేయబడును.ఈ బ్రహ్మోత్సవాల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి తోపాటు వేద పండితులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారు.

## కాటాపురం సమీపంలో ఘోర రోడ్డుప్రమాదం

- బైకు కారుడికోట్టుకున్నదుర్ఘటన
- బాలిక బాలుడి కాల్లకు తీవ్ర గాయాలు
- క్షేతగాత్రులను కాటాపురం ఆసుపత్రికి తరలింపు,,

**తెలుగు వెలుగు- తాడ్వాయి ములుగు అక్టోబర్ 27**



వేగంగా వస్తున్న బైకు,కారుడి కోన్న సంఘటనలొ చిన్నపిల్లలు గాయాలు అయ్యాయి... మండలంలోని నర్సాపురం సమీపంలోగల గౌరారం వాగుమూలమలుపు వద్ద ఈదుర్ఘటన సోమవారం మద్యాహ్నం చోటుచేసుకుంది .ప్రయణికులు తెలిపిన వివరాలు భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాశ్రీరంగపురంకు చెందిన బార్యభర్త ఇద్దరుపిల్లతో కలిసి పస్రాకు వెల్లెందుకు బైకుపై భయలుదేరారు. సిరిసిల్లాజిల్లాకుచెందిన ఓకరు కారులో పయనమై రంగాపురం వస్తున్నారు, నర్సాపురం సమీపంలోని గౌరారం వాగుమూలమలుపు వద్దకు రాగానె బైకు,,కారుడికోట్టుకున్నాయి. బైకుపై ఉన్న ఇద్దరు బాలిక ,బాలుడి కాల్లకుబలమైన గాయాలైయి లేవలేదు ఉన్నారు, ఘోరమైన ఈరోడ్డుప్రమాదంతొ ఆ పిల్లలతల్లిదండ్రులు రోదిస్తున్నారు, రోడ్డువెంబడివెల్తున్న ప్రయణికులు, గ్రామస్తులుతెల్సుకుని క్షేతగాత్రులను సమీపంలొని కాటాపురం ఆరోగ్యకేంద్రానికి తరలించారు, వైద్యులు వాల్లకుచికిత్స చేశారు మెరుగైన వైద్యానికి ములుగుకు తరలించమని తెలిపారు, మూలమలుపుల వద్దప్రమాద సూచికబోర్డులను అధికారులు ఏర్పాటుచేయక పోవడంతొ ఇలాంటిరోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ప్రయణికులు ఆరోపిస్తున్నారు, అధికారులు ప్రయణికుల పట్లచేసేతప్పిదాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

## ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం

- ప్రైవేట్ టీచర్స్ కు గుర్తింపు కార్డు ఆరోగ్య భీమా కల్పించాలి

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**



ఎన్టీఆర్ జిల్లా నందిగామ కె వి ఆర్ కాలేజీలో ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ ప్రొఫెసర్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కే బాబ్జి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రైవేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ బచ్చలకూర పుష్పరాజ్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ పనిని చేస్తూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ స్కూల్ యాజమాన్యాలకు తెలియపరుస్తూ నేడు ప్రైవేటు ఉపాధ్యాయులు సరైన వేతనాలు లేవని జీవన భద్రత లేదని ఇంకా అనేక సమస్యలను పాఠశాల యాజమాన్యాలకు వివరిస్తూ పాఠశాల యాజమాన్యాలు మానవతా దృక్పథంతో సరైన వేతనాలు ఇవ్వాలని ఈసిఐ పిఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలని పాఠశాల యాజమాన్యాలు కోరారు అప్స డెమొక్రటిక్ యూనియన్ అధ్యక్షులు జి మోహన్రావు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ టీచర్స్ ని ప్రభుత్వం గుర్తించాలని సంక్షేమ పథకాల్లో ప్రైవేటు టీచర్స్ ని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అప్స్మా ప్రైవేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తులసి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేట్ టీచర్స్ కు గుర్తింపు కార్డు ఇవ్వాలని కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య భీమా కల్పించాలని కోరారు అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ చైర్మన్ శరత్ చంద్ర పాల్గొని విద్యార్థుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ పదో తరగతి తర్వాత ఎటువంటి కోర్సులు తీసుకొని ముందుకు వెళ్లొచ్చు ఏ కోర్సులు తీసుకుంటే విద్యార్థులు ఉన్నత స్థానాలకు విద్యార్థులకు చేరుకుంటారు తెలిపారు.

# రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

- వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలల హక్కుల ప్రజా వేదిక

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అక్టోబర్ 27**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 14 బాలల దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 సంవత్సరాల వయసుగల విద్యార్థులకు 33 రంగాలలో ప్రతిభ కలిగిన వారికి రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు ప్రధానం చేస్తున్నట్టు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు విద్యార్థులు దరఖాస్తు చేసే వివిధ రంగాలు. దేశభక్తి పాటలు. భరతనాట్యం. గిటార్. కీబోర్డు ప్లేయింగ్. ఫ్లూటు. పర్వతాహెూరన. యోగా. చిత్రలేఖనం. కార్టూన్స్. కవిత్వం జానపద నృత్యం. జానపద పాటలు. మిమిక్రీ .మ్యాజిక్. సైకిలింగ్. వాలీబాల్. కబడ్డీ. కోకో బ్యాట్మెంటన్. చెస్. ఫుట్బాల్. రన్నింగ్. జాతీయ సమైక్యత శిబిరం.. కరాటే. కూచిపూడి. కోలాటం. తబలా. బతుకమ్మ.%ఒ%



స్విమ్మింగ్. బాస్కెట్బాల్. స్కిటింగ్. .టెన్నిస్ . అర్చరి .ఈ రంగాలలో నైపుణ్యం గల విద్యార్థులకు వారి వద్ద ఉన్న మెరిట్ సర్టిఫికెట్లు ఆధారంగా మా బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్రస్థాయిలో బాలమిత్ర అవార్డులు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు
28

# యూ డైస్ లో వాస్తవ పరిస్థితికి అనుగుణంగా అప్డేట్

- చేయించాల్సిన బాధ్యత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులదే
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్




**తెలుగు వెలుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27**
కొత్తగూడెం : జడ్పీహెచ్ఎస్ ఆనందఖని లో ఉన్న జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో జరిగిన స్వచ్ హరిత పాఠశాల రేటింగ్స్ ఎస్ హెచ్ వీ ఆర్ యూ డైస్ ం 2025-26 శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉడిసి 2025బి26 విద్యా సంవత్సరం కి సంబంధించి ప్రతి పాఠశాల ప్రొఫైల్ అప్డేషన్ ఈ నెల 31 తేదీ లోగా పూర్తి చేయాలని తెలియజేస్తూ, వీటికి సంబంధించి 100% యూ డైస్ వెరిఫై చేయాల్సిన బాధ్యత కాంప్లెక్స్ హెడమాస్టర్స్ ది మాత్రమే అన్నారు.యూ డైస్ లో రిపోర్టును సక్రమంగా ఎంటర్ చేయకపోవడం వల్ల మన జిల్లా పీజీఐ ర్యాంక్ తగ్గి పోతుందని అన్నారు.ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ , డ్రింకింగ్ వాటర్ , టాయిలెట్స్ , రాంప్ మొదలైనవి సరిగ్గా వెరిఫై చేసి, నమోదు చేయించాలని అన్నారు.ఎలక్ట్రిసిటీ , డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటి లేకపోతే వెంటనే వాటిని అప్లయ్ చేయించి, యూ డైస్ లో అప్లోడ్ చేయించాలి.టాయిలెట్స్ శాంక్షన్ అయిన పాఠశాలల యూ డైస్ లో టాయిలెట్ అండర్ కన్స్ట్రక్షన్ స్టేజ్ లో ఉన్నట్లు అప్లోడ్ చేయించాలి.ఈ విషయాలన్నీ సీఆర్పీ మానిటర్ చేస్తూ, కాంప్లెక్స్ హెచ్ ఎం కు తెలియజేయాలి.

# పోలీస్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ..

**గంభీరావుపేట అక్టోబర్ 27 తెలుగు వెలుగు.**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజు పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా పోలీస్ ఆధ్వర్యంలో" సైకిల్" ర్యాలి నిర్వహించారు, ఈ



కార్యక్రమంలో , ఎస్సై అనిల్ కుమార్ తో పాటు వారి సిబ్బంది, ఆక్స్ఫర్డ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి పత్రికలను తగలబెట్టిన టి ఆర్పి శ్రేణులు...

**తెలుగు వెలుగు/అక్టోబర్ 27.**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రజ్యోతి పత్రిక ఎడిటర్ రాధాకృష్ణకు వ్యతిరేకంగా ఆంధ్రజ్యోతి పత్రికలను తగలబెడుతున్న తరుణంలో సంగారెడ్డి జిల్లా మున్నిపల్లి మండల్ కాంకోల్ చౌరస్తా వద్ద తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆంధ్రజ్యోతి పత్రికలను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 42% రిజర్వేషన్



బీసీలకు కల్పించాలని బీసీలు తిరగబడుతున్న తరుణంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు చిచ్చుపెట్టేందుకు ఆంధ్రజ్యోతి పత్రిక ఎడిటర్ రాధాకృష్ణ ఆంధ్ర పాలకుల అండ చూసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అమ్ముడుపోయి తన పత్రికలో ఇష్టం వచ్చిన రాతలు రాస్తూ తెలంగాణలో చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నాడని . ఇకనైనా తన ధోరణి మార్చుకొని బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా తన కార్యాలయాలపై దాడులు చేసి ఆంధ్రకు వెళ్లగొడతామని హెచ్చరిస్తున్నట్లు ఆకుల హనుమాండ్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ యూసబ్ జగన్ గౌస్ శ్రీనివాస్ మహేష్ గౌస్ మైబబు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం

- ప్రైవేట్ టీచర్స్ కు గుర్తింపు కార్డు ఆరోగ్య భీమా కల్పించాలి

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**
ఎన్టీఆర్ జిల్లా నందిగామ కె వి ఆర్ కాలేజీలో ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ ప్రొఫెసర్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ సంఘాల రాష్ట్ర



అధ్యక్షులు కే బాబ్జి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రైవేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ బచ్చలకూర పుష్పరాజ్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ పనిని చేస్తూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ స్కూల్ యాజమాన్యాలకు తెలియపరుస్తూ నేడు ప్రైవేటు ఉపాధ్యాయులు సరైన వేతనాలు లేవని జీవన భద్రత లేదని ఇంకా అనేక సమస్యలను పాఠశాల యాజమాన్యాలకు వివరిస్తూ పాఠశాల యాజమాన్యాలు మానవతా దృక్పథంతో సరైన వేతనాలు ఇవ్వాలని ఈసిఐ పిఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలని పాఠశాల యాజమాన్యాలు కోరారు అప్ప డెమొక్రటిక్ యూనియన్ అధ్యక్షులు జి మోహన్రావు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ టీచర్స్ ని ప్రభుత్వం గుర్తించాలని సంక్షేమ పథకాల్లో ప్రైవేటు టీచర్స్ ని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అప్స్మా ప్రైవేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తులసి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేట్ టీచర్స్ కు గుర్తింపు కార్డు ఇవ్వాలని కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య భీమా కల్పించాలని కోరారు


# సెంట్రల్ లైటింగ్ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలి ఎమ్మెల్యే జారె

**తెలుగు వెలుగు దమ్మపేట ప్రతినిధి అక్టోబర్ 27**
దమ్మపేట మండలకేంద్రంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైటింగ్ పనులు త్వరగా పూర్తయితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు



# సహకార సంఘ అక్రమాలపై జిల్లా సహకార అధికారికి ఫిర్యాదు...

**తెలుగు వెలుగు : ఇల్లంతకుంట ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట సహకార సంఘం లో జరిగిన అక్రమాలు ఖరీఫ్ 2021 సీజన్ నుండి ఖరీఫ్ 2024 వరకు సీజన్లలో సహకారసంఘం లో దాదాపు 95 లక్షల అక్రమాలు జరిగాయని సెంటర్ల నిర్వహణలో అవకతవకల్లో సంఘం సుమారు 95 లక్షల రూపాయల పైగా నష్టపోయిందని జిల్లా సహకార అధికారికి సంఘ సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు.. దీనిపై సత్వరమే విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు అందించారు. దీనికి స్పందించిన జిల్లా సహకార అధికారి పూర్తిస్థాయిలో విచారణ చేసి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి : అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు)చంద్రశేఖర్.

- ప్రజావాణిలో 59 దరఖాస్తులు.

**తెలుగు వెలుగు/అక్టోబర్ 27.**




ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లు వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కి 59 దరఖాస్తులు అందాయి . జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో పాటు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అధికారులు ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జనుకుతున్న జనం జారి పడతామన్న భయం

**జుక్కల్ ఆర్సీ అక్టోబర్ 27 తెలుగు వెలుగు**
నిజాంసాగర్ మండలంలోని ఆరేడు గ్రామంలో పోచమ్మ గుడి వద్ద ఉన్న నీళ్ల ట్యాంకు అపరిశుభ్రత ఉండడం వల్ల తరచు ఇబ్బంది పడుతున్నామని ఆ గ్రామ వాస్తవుడైన గోపాల్ తెలియజేశారు. నీళ్లు నింపడానికి వెళ్ళినప్పుడు జారి పడుతున్నామని.. ఈ వాటర్ ట్యాంక్ రెండు నెలల నుండి శుభ్రం చేయకపోవడం గమనార్ధమని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు తెలియజేయపరిచిన పట్టించుకోవడంలేదని వారు విన్నవించారు.



# పైడిగుమ్మల్ మెథడిస్ట్-చర్చి లో స్త్రీల సమాజ కూడిక..!!

**కోహీర్/అక్టోబర్ 27 (తెలుగు వెలుగు అనిల్ కుమార్):-**
జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండల పైడిగుమ్మల్ మెథడిస్ట్-చర్చి సంఘ కాపరి రాకేష్ %ః% పాస్టర్ అమ్మ ఆధ్వర్యంలో స్త్రీల సమాజ కూడిక అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రేణుక జాన్ విక్టర్ డిఎస్ పాల్గొని తన అమూల్యమైన సందేశాన్ని అందించారు. క్రిష్టియన్ అనేది మతం కాదని ఏసుక్రీస్తు మార్గంలో నడవాలని ఈ లోకంలో శాంతి సమాధానం ప్రేమతో మెలగాలని ఆమె



బోధించారు. స్త్రీల సమాజం కూడిక సందర్భంగా పైడిగుమ్మల్ గ్రామంలో చర్చి వద్ద పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కార్యక్రమం రేణుక జాన్ విక్టర్ డిఎస్ కు గ్రామస్తులు,డప్పు సలోమన్ ప్రవీణ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ రాకేష్ వారి కుటుంబం స్త్రీలు యవ్వనస్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సత్తాలేక బీజేపీ పార్టీ ఓట్లు చోరీ చేసి గెలిచింది.

- పైడిగుమ్మల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**కోహీర్/అక్టోబర్ 27 (తెలుగు వెలుగు :-**
జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండల్ పైడిగుమ్మల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే సత్తాలేక బీజేపీ పార్టీ ఓటు చోరీ చేసి గెలిచిందని,కాంగ్రెస్ పార్టీలో ఐక్యంగా ఉండి 2029 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించి కేంద్రంలో అధికారంలో రావడం ఖాయం అని పైడిగుమ్మల్ కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు దావీద్ అన్నారు.సోమవారం నాడు కోహిర్ మండలంలో పైడిగుమ్మల్ లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ నాయకులు పార్టీ శ్రేణులతో కలిసి ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమం చెపడుతూ..బీజేపీ చేస్తున్న ఓట్ల దొంగతనంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జ్ఞారత్నం , కాంగ్రెస్ నాయకులు దావీదు , ప్రేమ్ కుమార్ , వినయ్ కుమార్ ,సంపత్ తదితరులు పాల్గొన్నారు...

## జహీరాబాద్ నియోజకవర్గం లో ఆంధ్రజ్యోతి పత్రికను తగలబెట్టిన : తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు..


**తెలుగు వెలుగు/అక్టోబర్ 27.**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి పిలుపు మేరకు మెదక్ జిల్లా జిల్లా ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్ మరియు విజయ లక్ష్మీ ఆధ్వర్యంలో జహీరాబాద్ లో



ఆంధ్రజ్యోతి పత్రికను తగలబెట్టడం జరిగింది.బీసీలకు 42% శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో దళితులు అసంతృప్తిగా ఉన్నారు అని ఆంధ్రజ్యోతిలో తప్పుడు రాతలు రాసిన వేమూరి రాధాకృష్ణ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తు నిరసనగా ఆంధ్రజ్యోతి పత్రికను జహీరాబాద్ లో తగలబెట్టడం జరిగింది. ఆంధ్రజ్యోతి ఎండి రాధక్రుష్ణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తు తెలంగాణ నుండి ఆంధ్రజ్యోతి చానల్ మరియు పేపర్ ని తరిమికొడతామని అలాగే ఛానెల్ ప్రసారాలు నిలుపుదల చేస్తామని హెచ్చరించడం జరిగింది.

# ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ

**తెలుగు వెలుగు వనపర్తి అక్టోబర్ 27**






వనపర్తి మునిసిపాలిటీకి రూ.18.70 కోట్ల (UIDF)నిధులు మంజురూ పట్టణాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి మునిసిపాలిటీకి తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో రూ.18 కోట్ల 70 లక్షలను మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు Uidf నుంచి మంజూరైన ఈ నిధుల నుంచి వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో CC రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ నిధుల మంజూరికి సహకరించిన ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహకి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు కి, వాకిటి శ్రీహరి,నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456